
శ్రీమదుమారమణాయనమః.



ఉన్మాదసహస్రము.

వెఱ్ఱికి వేయివిధములు.

ప్రథమశతకము.



సీ. మొట్టమొదటివెఱ్ఱి మూర్ఖున కతిరసాభ్యంచితకావ్యమ ట్లరుచిపుట్టు
యాచకావృతలోలుపాగ్రేసరునిరీతి నాత్మ యేవేళ నట్టాడుచుండు
భూషణార్థినియైన పొల్తిని సంఘసంస్కర్తయూపతియట్లు కసరఁదొడఁగు
మనుపురశ్చరణార్థి మాంత్రికునట్లు లోలోన నేమే సూక్తులు పచరించు
వినియువినమి కనియుఁ గనమిదినియుఁదని, యమిస్పృశించియు నెఱుఁగమియరయమి ౧
పరిమళము నగంధభావంబు మఱపును, దెలుపు వెఱ్ఱిమొగము దేఱు నరుని.

సీ. రెండవవెఱ్ఱి నొక్కండ పెక్కండ్రతోఁ బలెను సంభాషించు వ్యర్థవాద
మొనరించు గగనంబుఁ గనినవ్వు గాలితోఁ బోరాడు నొకవేళ బూతులాడు
నఖిలజంతుధ్వను లనుకరించుఁ బురాతనాంశంబులెత్తి వ్యాఖ్యసేఁ గడంగు
దెల్పరాని రహస్యము లొరులకుఁ జెప్పు దిగ్వసుఁడు నస్పృశ్యయు నగును
జెడ్డపని చేయఁ గడఁగు మంచిపనిఁ జెఱచు, నిద్రయుండుగును వెఱ్ఱితిండి దిను భయము
దొక్కతతినుండు సాహసమ్మొక్కతటిని, వికవికని నవ్వు నేడ్పుఁ గల్పించు ...

సీ. మూఁడవవెఱ్ఱికి మున్నిట్టి కఠినోక్తు లేటికనినోట రా వేషికతము
యని లోకు లేర పిచ్చా వెఱ్ఱియా యని సంభాషణములోన సాగుసేయు
నాకుఁ బిచ్చా యన్నసీకంచు వాదించి కానిలే రేపురా గడవలేదు
పోయి ర మ్మని పంపఁ బోయి భార్యనుదిట్టు బిడ్డల మిషవెట్టి బిట్టుఁగొట్టు
నాకుఁ బిచ్చని యెవ్వరెన్నఁడనలేదు, నాకుఁ బిచ్చట యనికొంచు నాఁడునాఁడు
నిద్రపోవక ప్రలపించి నెయ్యునైనఁ, గసరినైఁ భుజుఁ గంబానఁ గట్టఁబడును. ౩

సీ. నాల్గవవెఱ్ఱిలో నాయనా నిన్నప్డు తిట్టినదానికా యిట్టి శిక్ష
త్రైరాశికములెక్క తప్పఁ దప్పెఁ బరీక్ష తంటాలమారి సాధనముగొనియె
కీరన్నఁ బిలువకు పెట్టు తిందును బువ్వ చెప్పరా సంతలు చెప్పకోర
బిడ్డనైనను రేపు పిలిపించికొందును గొలుసువిప్పినఁ బండుకొందు నాకుఁ
గడుపు నొప్పి నీళ్లు గావలెఁ దాళపుఁ, జెవిని దెమ్ము చెల్లి చెప్పఁబోకు
పట్టిదేనె వదలిపెట్టిననింతలోఁ, గాకినాడ యనుచుఁ గన్నుగీటు. ౪

సీ. ఐదవవెఱ్ఱి బొయ్యని కుక్క మొఱిగిన దానితోఁ బాటుగాఁ దాను మొఱుగు
గాలికిఁ దలుపు దగ్గఱఁ బడ్డ షమ్మనఁ జెయితట్టి యెగిరి యెచ్చెల్లనుఱుకు
నాకసం బుఱిమిన నర్జునఃఫల్గునః, కొట్టునీతస్సని బిట్టిపడును
గడియారమును గాంచి కట్టెని గింజాకో చచ్చిన మ్రింగను బిచ్చిమందు
నొక్కదానికినొక్కఘుంటెక్కువగును, నేఁడు గానిమ్ము గంపెఁడు నిమ్మకాయ
లైనఁ దెమ్మను బిల్లనూయగపఱిచెదఁ, దోడనిమ్మని తిట్టు సంతోషపడును. ౫

సీ. ఆఱవవెఱ్ఱిలో నన్నంబు దినుమన్నఁ దాయెత్తు విప్పెదవా యటనును
దానమాడర యన్నఁ దాళు నీవానీటఁ జేయిముంచితి వేమి చేర్చితివనుఁ
బండుకోరా యన్న బల్లపైపాట్లాలు వంటింటఁ బెట్టెన వాయటనును
మాటాడకురయన్న నోటికిఁ దాళమా నీవొక్కతెవె యమ్మ పోవెయనును
ఎట్లు గుదురునురాయన్న నేమిజబ్బు, పిచ్చిగాదమ్మ పెదపెద్ద నేళ్లుపెట్టి
చంపుచున్నారు దొమ్మరి సత్తిగాఁడు, వైద్యుఁడయ్యెనె యని బడాపగులనవ్వు. ౬

సీ. ఏడవవెఱ్ఱి థానెప్పుడుఁ గారంబుఁ దినుచుంటఁ బులుసు హృద్వీథిమండు
నట్టివేఁడిపదార్థ మారగించుటఁ గోపగించుటయు నుపవసించుట లవ
ణాధిక్యభుక్తిచే నాతపంబునఁ బరిభ్రమియింప నువ్వులప్రప్ప నగిసె
నూనెయుమున్నగువాని సేవించుటఁ బెరుఁగు ద్రావుటఁ గల్లు వెల్లుగొనుట
గంజి తఱ నిణి గ్రోలుట ఘర్మకాల, మందును శరత్తునందు జీర్ణావసరము
నందుఁ గామాంధుఁడైన మధ్యాహ్నముననో, యర్ధరాత్రంబుననో నరుసావహించు.

సీ. ఎనిమిదియవవెఱ్ఱి యెఱ్ఱఁగాఁ గాఁగిన నక్కఁజూచిన మేఁకపుక్కటూరి
జంతుహింసలఁ గాంచినంతనె గరువుట్టుఁ దాటిపెంకలుగీఱ ద్రవపదార్థ
ములు సూడ వ్రణపట్టికల ముడుతలుగన నొలిచిన పచ్చితోల్గలయఁగనఁగ
మరణంబు విన్నను మాంసంబు గన్నను మంటలు సూచిన గంటవినిన
నార్తనాదంబు హాశమున నాలకింప, దొఁగ దొంగని యఱచినఁ దోడులేక
యున్న నెన్నిగతులనో యీయుగమునందు, మెలఁతలనుబట్టి బాధించు మిక్కుటముగ.
గీ. తొమ్మిదవ వెఱ్ఱియును బొలంతులనె పట్టు, ధనమువెఱ్ఱియు నగలు వస్త్రములవెఱ్ఱి
సుందరాకృతివెఱ్ఱి యసూయవెఱ్ఱి, సంతుపై వెఱ్ఱి పూజలు సలుపువెఱ్ఱి.
గీ. పదియవది యగువెఱ్ఱి సంభవిలు స్త్రీపు, రుషుల కనవరతంబు గో[illegible]కుల వెఱ్ఱి
నాటకమువెఱ్ఱి కథవెఱ్ఱి నవలవెఱ్ఱి, వెఱ్ఱిలో వెఱ్ఱి కొసవెఱ్ఱి వేలవెఱ్ఱి. ౧౦
సీ. పదునొకండవవెఱ్ఱి పరఁగునుష్ణాన్నము కృష్ణ డల్పాన్న, మొక్కపుడుఁ జలిది
యొక్కట్లు దినుటను నూరక ప్రత్యాదివారంబు నేరండపానమునను
వాంతియు శమలంబు వలయునంచునొనర్చు కొనుట ధాతుక్షయగుణ మెఱుంగ
కుపవాసములు చేసి యోపిక వమ్ముగా నొసరించుకొనుటచే నుద్భవిల్లి
దీర్ఘచింతామలను దెల్వితేట లుడిగి, హృదయ మది దుష్టమై యూహయెడలి స్మార
కంబు దప్పి వికారదృక్ప్రకట మగుచు, వాతజోన్మాదమను పేర వఱలి యెందు. ౧౧
సీ. పండ్రెండవగియగు వాతజోన్మాదము గలుగుటఁ దెలియు లక్షణము లివ్వి
కారణం బొక్కింత గలుగకయే నవ్వుఁ దగనిచోటను హాస్యతను నెఱపును
గూనిరాగంబులు గుసగుసల్ కుంటినృత్యంబులు చిఱునవ్వు సాంగవాద్య
మర్థవిహీనమా వ్యాహార మొనరించు ముక్కుమూతియుఁ ద్రిప్పు మూర్ఖవృత్తి
రోదనం బొనర్చు రూక్షమా దేహంబు, మేనుచిక్కినొండె మెక్కినన్న
మఱుగునపుడువ్యాధియధికంబునొందును, నొడల నరుణకాంతి గడలుకొనును. ౧౨
మ. పదుమూఁడైన యుమాద, మేగుణము చెప్పంబడ్డవో శాస్త్రకో
విదపక్కి న్విషకోటి కాగుణము లుర్వింగల్గుమద్యంబు నొ
ప్పిద మొప్ప న్వినియోగముంజలుప కేవేళఁ వృథాసేవచేఁ
బొదలు న్వింతగ భూగృహాంగధనలబ్ధుల్ క్షీణతం జెందఁగన్. ౧౩
సీ. పదునాలుగవవెఱ్ఱి యుదయమా దుర్బుద్ధు లోరులస్వభావంబు లరయలేక
దొర లెప్పుడును ద్రావుదురు వారి కైశ్వర్య లోపమాయెనో మనలోపమేమి
యని కన్ను మిన్నుఁ గానని దుష్టసహవాసములలోఁగి జారత్వమునకు [illegible]
మైనయీదుర్వృత్తి కలవాటుపడినను మద్యంబునై జధర్మంబు నతుల

కన్నమట్టులు మంచిదౌ నద్ది యుక్తి, యుక్తముగ వినియోగింపకుండిరేని
రోగమును నర్హముగ వినియోగపఱుప, నమృతతుల్యగుణంబుఁ దా నమరఁజేయు. ౧౪

సీ. పదునైదవదియయి పరఁగు నున్మాదము ప్రాచుర్య మిదియగుఁ బ్రాణికోటి
కన్నంబు ప్రాణమౌ నది సుప్రమాణమై యధికమై యసుఱుల నపలికనుచు
గరళంబు ప్రాణభంగకరవృత్తియునైనఁ దిలమాత్రసేవ వర్ధిలుసుఖంబు
నీని నెఱుంగక పానాత్యయంబునఁ జెడుదురు మద్యంబు చిత్తవీథి
కెక్కి స్వగుణపుష్టి నింద్రియౌజోధాతు, గుణసమృద్ధిఁ జెఱిచి కొంకక యల
ధాతువునకుఁ గల్గు దశశక్తులను సత్త్వ, గుణము మాల్చు దీనఁ గూడదు మదము. ౧౫

సీ. పదునాఱవదియగు పానజమద మను వెఱ్ఱినాలింపుఁడు వివిధగతులు
వేఁడిచేయుగుణంబు పోఁడిమేచే శీతలోపచారములకు లోఁపుగాదు
తీక్ష్ణత్వముండి మతిని బోనడంచును సూక్ష్మత్వమున మేనఁ జొచ్చువేగ
విశదతఁ గఫశుక్రవృద్ధికడ్డమువచ్చు రూక్షత్వమున వాతరూఢమగును
ఆశుకరవృత్తిఁబుట్టి మోహాదులెల్ల, గగురుపాటొందు దేహంబుఁ గదలుకొనును
జొక్కులాహిరమించిన శూన్యహృదయుఁ, డెల్లతాపులఁబడి దొర్లు హీనబుద్ధి. ౧౬

సీ. పదునేడవదియగు పానంపువెఱ్ఱి యిట్టిదియని నరుఁ జూచి యెన్నవచ్చు
మద్యంబు మృద్వన్నమాంసాజ్యభక్ష్యభోజ్యములతో సేవింప నాయువెదుగు
దేహపుష్టియుఁ గల్గుఁ దెల్పినట్లుగఁ ద్రావ సౌందర్యమొదవును సంతసంబుఁ
దేజస్సు విక్రమదీప్తియు నలవడు నదిగాన కజ్ఞు లన్నాగు లుడిగి
మొగముగడుగంగ సందెవార్వఁగ జలంబు, లుడిగి దీనిన వాడి నాకొడమెతేవొ
నీరసపు నీరు ద్రావంగ నేరననుచు, గుండెయెండి కృశించి తా నుండుకతన. ౧౭

సీ. పదునెనిమిదవవెఱ్ఱి పొడలు మద్యమదాఖ్య మద్యపానముచేసి మతిచలింప.
కుండనాటకముల నొప్పుగా నటియింత్రు సంగీతములఁ బాడఁ జాలియుంద్రు
సరససంభాషణ సంతుష్టభోజన సుఖనిద్రలను మత్తుసోఁక కుంద్రు
శయ్యతోడఁ బురాణశైలి భంజింపక కథ నింపుగాఁ జెప్పఁ గాంత్రు మఱియు
మద్యసామాన్యగుణ మగుమత్తు గొనక, మంచిపను లెన్నియోఁ జేయుచునుజాలుంద్రు
గాని వారిని సజ్జనకత్యు నిడుట, వేయునొక్కటి యగువెఱ్ఱి వేయునేల. ౧౮

సీ. పందొమ్మిదవవెఱ్ఱిఁ బానకారణమున మత్తిల్లి బుద్ధి సూక్ష్మత నశించి
స్మృతి దప్పి వడి తనసిగ తానె బిగఁబట్టికొని విడురా ముండకొడుక యనును
గొణుఁగుపోయినమాట గొడఁగు నేనిప్పుడు త్రాగుటమానితి ధనములేక
యను శాంతి నిల్పవక యట్టిట్టు విసుగును ద్రాగి పొర్లునని యాత్మసఖుఁ గోప

గించు నిద్రపోవు నించుకసేపట, లేచు నీళ్లు గలిపె నీచుఁ డంచుఁ
దిట్టు నాగవుండ్లఁ దినఁ దన్నమెక్కుడు, త్రావఁ జోటులేకపోవు నంచు. ౧౯

సీ. ఇరువదియవవెట్టి నెఱుఁగఁడు వావివరుసలు పెద్దలసైన విసిగితెగడు
బ్రాహ్మణాండమ్ముఁ జేఁపలుఁ గలకల్లును దిను బ్రహ్మలేక వ్రేల్లుఁ ద్రోల్లి
మంతనంబునఁ జేసి మాటిన పెల్లను వెలిపుచ్చుఁ బ్రాణహత్యలు మొదలుగ
నేదేనిదుష్కార్య మొనరింపఁ దలఁపున్న, నెవ్వరు వినిని యెత్తిపలుకఁ
గానికూళ్లు దినును గావింపరాని కృత్యములు సేయుఁ దన్నుఁ దాఁనె మఱచు
మద్యపానమునకు మడిగట్టుకొనసేల, యని సమస్తమునకు నతఁడెవచ్చు. ౨౦

క. ఇరువదియొకటవవెట్టిని, మరణించినవానిరీతి మ్రానిక్రియం దా
నరుఁడుండు నెఱుకగలగొ, వ్వరు నీపానంబువాఁతఁ బడుదురె జగతిన్. ౨౧

క. ఇరువదిరెండవవెట్టిని, బోరిపుచ్చెడు పులులు గలుగు పొదరిండ్లక్రియం
బోరి గంజాగృహములలోఁ, జోరఁబడి నశియింత్రు జ్ఞానశూన్యులు పెలుచన్. ౨౨

క. ఇరువదిమూఁడవవెట్టిని, సరసాన్నము లుడిగి యెపుడుఁ జాలఁగ మద్యం
బురుచింబడి దుర్బలుఁడై, మరణించును బుద్ధిలేనిమనుజుఁడు భూమిన్. ౨౩

సీ. ఇరువదినాలుగై యొసఁగినవెట్టి కోపంబప్డు భీతిఁ బిపాసితుఁడగ
శోకంబు పట్టున క్షుధితుఁడై యున్నప్డుఁ బనులచే నాయాసపడిన సమయ
మందున మలమూత్రబంధనంబునఁ బొట్ట నిండ నీర్ద్రావి జీర్ణింపకుండ
మరలభుజించియు మైస్రుక్కియున్నంత నెండతాఁకుడువడియుండునదన
మద్యపానమునను మనుజునకు విశేష, వికృతు లొదవు నిట్టివేళ లన్ని
విడిచి యుచితవేళ విధివంతముగఁ ద్రావఁ, గడఁగ నంతగండకత్తెరేమి. ౨౪

క. ఇరువదియైదవ వెట్టిని, నిరుప్రక్కల నొప్పి శ్వాస హిక్క శిరఃకం
పరుజయు నిద్రాభంగము, బిరముగ నరుఁబొందు మద్యతీక్ష్ణత్వమునన్. ౨౫

క. ఇరువదియాఱవవెట్టిని, జ్వరము చెనుట దప్పి భ్రమము పచ్చఁబడినమేన్
పరితాపము స్ఫురియించుం, బరువడిఁ బైత్తాప్తి మద్యపాయింగనినన్. ౨౬

క. ఇరువదియేడవవెట్టిని, శరీరమతిభారయుతము జలుబు విరసతా
స్ఫురదాస్యము మూత్రాదిక, నిరోధమును గల్గుఁ బాననియమము లేమిన్. ౨౭

క. ఇరువదియెన్మిదియవవె, ట్టి రయంబున నుబ్బుఁ గడుపు త్రేఁపులు మెండౌ
పరితాపము త్రావినక, ల్లరయఁగ జీర్ణంబుగామి నగపడునెందున్. ౨౮

క. ఇరువదితొమ్మిదియవవె, ట్టిరవగుఁ దనయేకపుత్త్రుఁ డేనేండ్లున్నన్
దరిఁజేరనీఁడు రేకను, ధరియింపం డెట్టు లొట్టె దైవము యనినన్. ౨౯

సీ. ముప్పదియవ వెఱ్ఱి యొప్పును బానవిభ్రమమన హృదయంబుఁ బట్టు నవయ
వంబులఁబోట్లు కఫస్రావ మాయాయి స్రోతస్సులను గంఠశోషణంబు
మూర్ఛ వాంతియు జ్వరమును దలనొప్పియుఁ దలనుంట రొయనవు మద్యమును దప్పి
కారంబు నన్నవికారమారుచ్య భక్ష్యములపై నరుచి లక్షణము లివ్వి
గలుగు దేహమందుఁ గదలఁగా దున్నివి, త్తనము పవనఁ జల్ల నెనసినట్లు
పాదుకొనును వినవు పైబాధ లెన్నఁడు, విడుచుఁ బ్రాణ మొక్కవేళయందు. ౩౦

సీ. ముప్పదియొకటగు ముప్పగువెఱ్ఱిని బెదవులు వ్రేలాడు హృదయమునను
శీతంబు వెలుపలఁ గాతరోషంబును నోట జిడ్డునుగల్గును దదనోష్ఠ
జిహ్వాలనైల్యము చేరుఁ గన్నులనెఱ్ఱ వాగొండె గాకను బచ్చరొయండెఁ
బుట్టును మితిమీఱి పురుషుఁడు మద్యసేవాసక్తుఁడౌట నయ్యాధయుఁ దొంత
కాలముండు వలగు కష్టసాధ్యంబగు, మందులేల రోగమహిమ ప్రబలి
కుదురఁబెట్టుఁ బీర్ల గుండానఁ బడవైచి, తాని యేదొ యొక్క తరుణమందు. ౩౧

క. ముప్పదిరెండవ వెఱ్ఱిని, దప్పాకొన స్వార్గమొందు దగు మద్యాతిక్
గుప్పున వెడలిన దోసము, చప్పునఁ దత్సేవవిడున శాంతిం బొందుక్. ౩౨

క. ముప్పదిమూఁడవ వెఱ్ఱియు, ముప్పొవదవినఁ ద్రావమాని ముఖ్యారోగ్యం
బెప్పుడు గలిగిన వెండియు, నెప్పటియాటాడువాని నెత్తికొని చనుక్. ౩౩

సీ. ముప్పదినాల్గవమూర్ఛాఖ్య వెఱ్ఱి తా నీక్రింది వేళల నిరవుకొనును
క్షీణించియున్నను జెందని యాహారము భుజించియున్న విణ్మూత్రబద్ధ
మయినప్డు దెబ్బల నంగమెల్లను ఘాతములఁ బొందినప్పుడు మున్నుగలుగు,
సత్త్వగుణంబు నాశమునొంది బాహ్యాంతరముల నింద్రియముల ధమనులందుఁ
గ్రూరవాతాదిదోషములు లుక్కదురుపడిన, సంజ్ఞను వహించునాడుల శక్తిపోయి
మ్రానుపడి వ్రాలెదురు నేల మనుజులదియె, మోహమందురు కొందఱు మూర్ఛయంద్రు.

క. ముప్పదియైదవ వెఱ్ఱిని, దెప్పరమగు ఱొమ్మునొప్పి దేహమువిఱుపుల్
విప్పుగు బడలిక జృంభలుఁ, జెప్పును రానుండె మూర్ఛ సిద్ధం బనుచుక్. ౩౫

క. ముప్పదియాఱవవెఱ్ఱిని, గప్పుగ నెఱ్ఱగను జూచు గగనము మూర్ఛం
జొప్పడి యప్పుడ లేచును, నొప్పులఁ గంపంబుఁ గృశతనుం గమమేనక్. ౩౬

క. ముప్పదియేడగు వెఱ్ఱిని నుప్పరమును రక్తపీతయుతవర్ణములం
జెప్పును మూర్ఛం దేజినఁ, గప్పును జెమ్మటలు దప్పి గ్లానియు మేనక్. ౩౭

సీ. ముప్పదెన్మిదియగు వెఱ్ఱి మూర్ఛమునిఁగి, లేచుఁ జిరకాలమునకును జూచి మిన్ను
మేఘయుతమను దేహంబు మిగుల బరువు, నెగడు నోటను జొంగ వాంతియును దోఁచు,

సీ. ముప్పదితొమ్మిదో మూర్ఛాభిధాయి వెఱ్ఱి జనించునని గుర్తింపవచ్చు
సన్నిపాతాంగలక్షణముగా వాతాది దోషత్రయముతోడఁ దోడుగూడి
బీభత్సకరములై వెడలుఁ జొంగలు దక్కఁ దక్కునపస్మారతావిశేష
గుణములతోఁ గూడి గొబ్బునఁ బడఁద్రోయు మనుజుని నేలపై మాటవెడల
నీక మూర్ఛలనేకముల్ పృథివియందు, బాలికల యువతులఁ బట్టి బాధపెట్టు
దుఃఖజాగులు గలవు ముందు వివరింతుఁ, జిత్తగింపుఁడ యవధాన చిత్తులగుచు. ౩౯

గీ. నలువదవవెఱ్ఱిపుట్టును నరులకెందు, రక్తమును జూడ దాని నాఘ్రాణ మొనరఁ
జేయ నదిగాన హింసలు చేయుచోట, నిలువరా దట్టి హింసలఁ దలఁపరాదు. ౪౦

క. నలువదియొకటవ వెఱ్ఱికిఁ, గలుగును విషమూర్ఛనామగౌరవ మదిశాం
తిలదు తనంతట నణుగని, విలక్షణముగుణంబు కలిమి వెజ్జులనెడిరీ. ౪౧

క. నలువదిరెండవవెఱ్ఱికి, మలయును మద్యజవిషాఖ్య మాస్యంబునకుం
గలుగును జీర్ణంబగు గుణ, మలయించి శమించునది తనంతటఁ దానై. ౪౨

క. నలువదిమూఁడవవెఱ్ఱియు, బలవత్తరములగు విషమువంకను గలవె
ల్లులు సర్పముగల మద్యము, నిలుపక సేవించువారినిం బొరిపుచ్చున్. ౪౩

క. నలువదినాల్గవ వెఱ్ఱిని, జలనవిహీనాంగములను జంతువులను జూ
డ్కులు నిలమి నూపిరాడమి, దెలియందగు రక్తజాఖ్య దీప్రపు మూర్ఛన్. ౪౪

క. నలువదియైదవవెఱ్ఱిని, బలుదెఱఁగులఁ బలుకు నొందు భ్రమయు మదిం జే
ష్టలుపక్కి జీర్ణమగువఱ, కిలఁబడియుండును సురాదు లెప్పుడుఁ గ్రోలన్. ౪౫

క. నలువదియాఱవ వెఱ్ఱి న, ఱలునది పైత్తమునఁ దమముగ్రమ్మిన మూర్ఛా
విలసనమున దానిని వై, ద్యులు నేర్పఱులైనఁ దొలఁగఁ ద్రోయుదు రెఱిఁన్. ౪౬

సీ. నలువదేడవవెఱ్ఱి నామంబు తంద్ర యింద్రియములశక్తి వర్తిలక యుండుఁ
గన్నులు చూడవు ఘ్రాణంబు మూచూడ దేవమూకముఁ బోలె సెసఁగుఁ జెవులు
బరువగు దేహంబు బడలిక మెండగు, నాలుక రుచిఁ దెల్పఁజాలకుండుఁ
దమము వాతమును గఫమును దీనికిఁ గారణంబులు గావున నరుఁడు మేలు
కనిన నిద్రించునట్టు లంగములు స్వవశ, మునఁ జరింపమి నిదియొక మూర్ఛయగును
మలఁపఁ జాలిన చక్కని మందుగలదు, వైద్యరత్నంబులక్కడ వలయునేని. ౪౭

సీ. నలువదెనిమిదవ యున్మాదంబు నిద్రయె యొల్లగు నెఱిఁగినదేని దాని
కారణం బెఱుఁగరు గతిపయజనులు మానసము మిక్కిలి శ్రమ నలఁగినప్పు
డింద్రియంబులు సుక్కి యేమియుఁ జేయఁజాలని యపు డావహించును బ్రపంచ
మునఁ బ్రాణికోటిని మున్నిటి తంద్రను నెక్కుడై మనసు వ్యాపృతిని మాలి

శ్లేష్మము తమోగుణంబును జీవులందుఁ, బ్రబలమై యుండఁగల్గు నిద్రయును నిద్ది
స్వప్నసంకులమును బ్రలాపయుతమగును, గొంతుకకుఁ బండ్లుగీటుట గుఱకగలుగు.

గీ. నలువదియుఁదొమ్మిదియునగు కలఁతవెఱ్ఱి, భ్రమయనఁగఁ బుట్టు వాత పైత్తములనుంద
మంబు కారణములు చక్రమధ్యమట్లు, భ్రమముదోఁచుట లేవఁడు పండుకొనును. ౪౯

గీ. ఏఁబదవవెఱ్ఱి గల్గు ననేకగతుల, మూర్ఛలన వాతపిత్తాదిముఖ్యగుణము
లాత్మశక్తిఁ గనంబర్చి యడఁగినంతఁ, దాను శాంతించు నొకట వైద్యంబు వలదు. ౫౦

గీ. ఏఁబదియునొక్కటవవెఱ్ఱి యింద్రియములఁగుదిగాఁ బట్టి వాక్కునక్కును బిగించి
దుర్బలునిలోన నిల్చి మృత్యువున కొప్పగించు సన్న్యాసమనుపేర నెంచికొనుఁడు.

సీ. ఏఁబదరెండవ యీవెఱ్ఱి యుడుకిని యన్నాదులను గార మామ్లరసము
లాపోష్ణకృత్పదార్థములు భుజించిన నింద్రియవశునరు హృదయ మెక్కి
యున్మాదమొదవించు నోర్పు దాననశించు నార్భటము దిగంబరాటనంబు
భయపెట్టుటయును గోపంబుచూపుట పర్వెట్టుట దేహంబు వేఁడిగిలుట
నీడయం దుండఁ జల్లనినీరు చిండి, దినఁగఁగోరుట పసుపుపచ్చని మొగంబు
గావుటయును నిట్టి దుష్టలక్షణము లొందుఁ, బిత్తజోన్మాదమని దీనిఁ బెద్దలండ్రు. ౫౨

సీ. ఏఁబదిమూఁడవ యొక్కటి వెఱ్ఱి దేహపరిశ్రమము చేయునట్టివాఁడు
మృష్టాన్నభోజియానేని గఫంబును బిత్తముతోఁ గూడి పేరుచంబు
నందెక్కుదుష్టమై యజ్ఞానమును గప్పి బుద్ధిపోకార్చి వృద్ధిచెంది
యున్మాదమును జేయు నొక్కప్డు మోహమా మాటాడనీదు సమలఁగనీదు
నరుచి మంద మంగనాసక్తి విజనస్థ, లాధివాసబుద్ధి యధికనిద్ర
వాంతిలాల లొదవు వాతను భోజనా, నంతరమున రోగ మధిక మగును. ౫౩

గీ. ఏఁబదియునాలుగవవెఱ్ఱి యేరుపడును, వాతపిత్తకఫంబులు వానివాని
వివిధగుణములు చూపింప వెత్తలిట్టి, వ్యాధి సన్నిపాతోన్మాద మనిరి తొల్లి. ౫౪

సీ. ఏఁబదియైదవ యిట్టివెఱ్ఱి జనించు భటచోరధనశత్రుభయమువలన
భార్యావియోగంబు భర్తృవియోగంబు ప్రియతమాలాభ విక్రియయుఁ దొసరి
మనసు ఖేదించియున్మాదంబు జనియించుఁ గ్రూరగవృత్తిని దానిగుణము లివ్వి
బహువిధంబులను సంభాషించు లోగుట్టు వెలివుచ్చునేకాంతవివృతిసేయు
గానమొనరించు వికటవిజ్ఞాన మొదవు, నవ్వునేవేళ నేడ్చు మానసము మూఢ
వృత్తి కిరవగు దీనిని వృద్ధులనిరి, శోకజోన్మాద మని పరిశోధనమున. ౫౫

క. ఏఁబదియాఱవవెఱ్ఱి య, నాఁ బరఁగును గన్ను లెఱ్ఱనయగుట యొడలన్
తేఁబరువుకాంతి దైన్యము, తోఁ బొదవిన మొగము గలుగు దుర్విషయుక్తిన్. ౫౬

ప్రథమశతకము.

గీ. ఏఁబదియు మీఁద నేడయియొసఁగువెట్టిఁ, దలసువాంచుసుఁ బైకెత్తుఁ దస్సయొందు
నిద్రనశియించు మత్తుజనించు నిద్ది, యగునసాధ్యమ్ము వైద్యులహస్తమునకు. ౫౭

సీ. ఏఁబది యందుపైనెనిమిదియవవెట్టి భూతసంబంధమవు నొకవికృతి
రానిభాషలువ్రాయుఁ బ్రస్తావమొనరించు ననధికారియును శాస్త్రార్థములను
రాఁబోవుఫలము పూర్వజ్ఞానివలెఁ జెప్పు నెత్తదింపఁగరానివెల్లఁగదవు
నొరులుచెప్పఁగలేని గురుసంఖ్యలెతెఁగించు భుక్తిలేకయ దేహపుష్టినొందుఁ
దనకుఁ దెలియని చిత్రలేఖనముసేయు, నర్థములుచెప్పు శ్లోకంబులరయకుండ
దుర్బలుండయ్యునడచు సుదూర మిట్టి, విక్రమ మమానుషంబుసుర్వినరునొందు . ౫౮

సీ. ఏఁబదితొమ్మిదై యొసలారువెట్టి దేవగ్రహోన్మాదసంబంధ మగును
నిత్యసంతోషియు నత్యంతశుద్ధుఁడు దివ్యమాల్యావృతదేహి యగును
నిద్రవోవఁడు శుద్ధనిర్జరభాషమాటాడు దేజస్వియౌ నమలనేత్రుఁ
డయియుండు వరములుదయసేయు బ్రాహ్మణభక్తివిశ్వాసము ల్పాటిసేయు
నిట్టిలక్షణములు గల్గునేనివాని, దయ్యమని కయ్యమనుచు బాధలకులోను
చేయరా దతఁ డొక్కప్రసిద్ధివలన, నట్లువర్తించు దాన నేహాని లేదు. ౫౯

సీ. అఱువదియవవెట్టి యరయంగనగు మాతృగణదేవతావేశగణన నద్ది
క్షుద్రమానవుఁబట్టి క్షోభపెట్టును దెమ్ము కోడినిగొట్టెఁ దే గోడ్డుఁదెమ్ము
అన్నంబువెట్టెద నని మ్రొక్కుదీర్పవు గుండంబుద్రొక్కవు కుఱ్ఱవాని
పేరుపెట్టవు నిన్నుఁద్రెళ్ళెదఁ గూల్చెద మూఁడుమూరలులేవు మోసపుచ్చఁ
దలఁచినాఁడవు చూడునాదర్పమనుచుఁ, ద్రేఁపబెత్తము జళిపించుఁ బీఁకికొనుచు
జిఱ్ఱవెండ్రుకలను గన్నులెఱ్ఱసేయు, సాంత్వనమ్మునఁ జల్లారి జరగు నవల. ౬౦

సీ. అఱువదియొకటవదగు వెట్టి గ్రామదేవతలమూలమునను బ్రకటమగును
ఉప్పుఁబత్తిరిలేని యొకపురుషుఁడో స్త్రీయొ నేను దేవత నని నిలయమందు
గద్దెలంచును నిల్పి కలకాలమక్కడఁ బొరలుచు సాంబ్రాణిపొగలు ధూప
మనివేయ నావహించినయట్లు లూఁగుచు మీకు భయములేదు మిమ్ము నేను
గాచియుంటిఁ గాఁడిగట్టు నాచెల్లెలు, రాఁదలంచె నిటకు రాకయుండఁ
గట్టివైతు నాకుఁ గట్టఁ గోకిమ్మని, యిల్లుగట్టు మంచు నెపుడుఁబాడు. ౬౧

సీ. అఱువదిరెండవదయిన వెట్టిజనించు మూఢమానవులకు బుద్ధిమంతు
లను జేరరాదు దానినిలక్ష్యపెట్ట రగ్రకులంబువారు మాదమ్మ ననుచు
గంగమ్మ ననుచు నాఁకలిగొంటి నాకేడుకొమ్ములపోతును దెమ్మటంచు
వేఁపరొట్ట పసుపు షెండిపొన్నుల బెత్తములు వంకకత్తులుం బూని యూర

వీథులంబడి ప్రజలను బెదరఁగొట్టి, యట్టహాసము సేయుచు నావురనుచు
నోరు దెఱచుచు సివమెత్తి ఘోరవృత్తి, మొండిగోడలు దుముకుచు మెండుకొనును. ౬౨

సీ. అఱువదిమూఁడవదనఁ దగు వెఱ్ఱిఁ గోపము గల్గియుండుట వడఁకుటయును
నవయవంబులు శిథిలావస్థనొందుట నురుఁగయుఁ జొల్లును నోటవెడలు
టయ్యు గాఢనిద్ర నుంటయును [illegible]లేక మూఁగయుఁ బోలెనుండుట గట్టిమూఁగ
యగుట సివంబాడుటాదియౌ గుణములు గలుగును క్షుద్రులో గ్రామదేవ
తలకతంబున నట్టి వారలు భయంబు, చేత నుపవాసములుచేసి చివికి యేమి
చేయ నేమియగునోయని చెడుందు రవని, మందులే దిట్టివారికర్మంబునకును. ౬౩

సీ. అఱువదినాల్గవ దనఁబడు వెఱ్ఱికి నమరు గ్రహోన్మాద మనెడు పేరు
చెమటగాఱును శరీరమునుండి యెక్కుడు బ్రాహ్మణాదులఁ గన్న బ్రహ్మగాఁడు
రాచవాఁ డలముత్తరాచవాఁ డుల్లిపాయలబచ్చు పిఱికిభయం చాడిగురువుఁ
బుచ్చగింజలు సామి పుచ్చుకొండని హాత్రిప్రతిమ నీకుం గితకితలుగలవె
యనుచు దోషోక్తులాడుచు నడ్డుచూపు, నూచుచును నిర్భయుండయి శ్రుతివిరుద్ధ
కార్యములు సేయఁజూచు వెక్కసము లేద, దెంతదిన్నను జనఁడొకింతే నిదృప్తి. ౬౪

సీ. అఱువదియైదవ దగు వెఱ్ఱి గాంధర్వ మది యిట్టులుండు నెల్లప్డు మనసు
సంతోషమును బొందు జనునకు నిసుకతిన్నెలమీఁద నుద్యానములను దిరుగ
నభిలాష మెండగు నాచారవంతుఁడౌ సంగీతమునయందు సంతసంబు
గంధపుష్పాక్షతల్ కలపముల్ పరిమళతైలము లర్కము ల్తలగడుగులు
వలిపములు నృత్యములు వీనిపైని బ్రీతి, గూర్చుస్మితహితమృదుపదగుంఫనమ్ము
వానితో మాటలాడంగ వానిపల్కు, లాలకింపంగ జనులకు హర్షమొదవు. ౬౫

సీ. అఱువదియాఱవ దగు వెఱ్ఱిఁ గన్నులెఱ్ఱగనుండు రమ్యములగునవి మృదు
ళంబులు రక్తవర్ణంబులు నగు వస్త్రములఁ దాల్చు గాంభీర్యము గనఁబఱచుఁ
జఱచఱనడచును జాఱుకుఁదనం బెచ్చు మితభాషియగు బంధుమిత్రులకడ
శాంతంబు వహియించు సకలంబు పట్లఁ బ్రశస్తమైనట్టి తేజంబు గలుగు
నెవ్వరేమిగోర నిచ్చెదనను నీకు, నేమివలయు నడుగు మిచ్చెదనను
వీని కేమియిత్తు వేఁడకరయే యను, యక్షుజం బుమాద మంటినపుడు. ౬౬

సీ. అఱువదియేడవ దైన వెఱ్ఱికిఁ గల్గుఁ బితృభక్తి తద్గ్రహప్రేరణమున
దర్భలు పఱచు ముద్దలుచేసి పిండములను బెట్టు పితరుల కనుదినంబు
నమవసయని శ్రాద్ధమని శాంతభావంబు గలిగియుండును బయిఁ గప్పువస్త్ర
ముపవీతముగఁ జేయు నపసవ్యముగ మార్చి జలతర్పణము సేయుఁ దిలలుగలిపి

మాంసభోజియగును మాషాక్తములు పిండి, వంటకములు గుడము పాయసంబుఁ
దినఁగ మనసుపడును మనసెప్డుఁ బిత్రుదేవ, తర్పణంబునంద తగిలియుండు. ౧౬

సీ. అఱువదియేనిమిది యగు వెఱ్ఱి నాగగ్రహోన్మాదమనియందు రుర్విబుధులు
ఉరగంబుగతినేల నురమునఁ బ్రాఁకును నాలుకచాఁచును నాకు సెలవి
కస్సను బుస్సను గసరుఁ గోపంబునఁ దలయెత్తు వంచును దారినడుమ
మసలుచుండును డాఁగు మాటున ముడుచుకొని పరుండు బుసకొట్టు నేర్పమీఱఁ
గుబుసమును సడల్చు గొబ్బునఁ దొడుగును, మెలఁపుఁ దోన పామువిూసములను
బాలుఁ దేనెఁ బ్రాలపాయసంబును బెల్ల, ముఁ జలిమిడినిగోరు భుక్తియందు. ౧౭

సీ. అఱువదితొమ్మిదియవ వెఱ్ఱి సోఁకిన మాంసమ్ము దిను చాటుమాట రక్త
పానంబొనర్చును నానావిధంపు మద్యమ్ములు రుచిచూచు నధికశౌర్య
మును గ్రోధమును గల్గి ముడివెట్టు బొమలను ధనమదదేహసిద్ధమగు బలము
గలిగి త్రిమ్మరును మిక్కిలి నిష్ఠురోక్తులు పలుకునెల్లర లజ్జ వదలివేయు
రాత్రులందు నిద్ర రాక సందులుగొందు, లందుఁ దిరుగు దుష్టుఁడగుచు మడియు
మైల యనఁడు శుద్ధిమాట యెఱుంగఁడు, రాక్షసగ్రహంబు రాయిడింప. ౧౮

సీ. డెబ్బదియవ వెఱ్ఱి డెప్పరంబగును దంత్రాంతరదర్శనవ్యాప్రియతను
వేదంబుఁ జదువును ద్వేషించు బ్రాహ్మణు దేవత లెవ్వరు తెలివిలేమి
గురుఁ డెవ్వఁ డొకనికోర్కులుదీర్ప నను బరిశుద్ధుఁ డౌటయకాని శుచియనంగఁ
దడిబట్ట కట్టుట యడియాశమా మాలమాదిగలకు రక్తమాంసయుతశ
రీర ముండ దొక్కొ రీతులా యివియని, నవ్వనోరుల మనసు నొవ్వ నెందు
బ్రాహ్మమంత్రు దీని రాక్షసోన్మాదమే, పలుదెఱంగు లిదియుఁ దెలియఁగోర. ౧౯

సీ. డెబ్బదిపై నొక్కటియగు వెఱ్ఱి పిశాచజుష్టపహా నది కడుఁ గష్టమబ్బ
దాన హస్తంబు లూర్ధ్వమ్ముగా నెత్తుట దేహంబు కృశియించి తీక్ష్ణమగుట
సందర్భహీనప్రసంగం బసంబద్ధవాచకయుతియును వాసనాక్త
సర్వాంగుఁడౌట యాచారశూన్యుండౌట యపరిశుద్ధుండయి యన్నపాన
ములను బేరాసగొనుట సంపూర్ణభుక్తి, గొనుట నిర్జన వనదేశమునఁ జరింప
నాసగొనుటయు నేడ్చుట యఖిలవిధవి, కారచేష్టలు చేయుట గలుగునెపుడు. ౨౦

సీ. డెబ్బదిరెండవ దబ్బఱయగు వెఱ్ఱి వృక్షాగ్రముననుండి శృంగమందు
నుండి గజాశ్వాదినుండి పడ్డప్పుడే గ్రహమైనఁ బట్టినఁ గన్నుగ్రుడ్లు
మిడివడ లాలలుమిసిన నోష్ఠంబులునాకిన వణఁకును వ్యాకులత్వ
మలవడి నిద్రలేదైన రోగమసాధ్య మందు లీలార్థ పూజార్థజుష్ట

దుర్గ్రహులు స్వస్థులుగ నగుదురు క్రమమున, స్వస్థులగుదురె హింసార్థ సన్నివేశ
భూతులగువారు పై దుష్టరీతిగుణము, లెన్న హింసార్థమని బుధబృందమెపుడు. ౭౨

సీ. డెబ్బదిమూఁడయి ప్రబ్బువెఱ్ఱికిని బ్రోర్థమిఁ బట్టు దేవతాగ్రహము సంజ
ప్రొద్దున రాక్షసభూత మావేశించు నష్టమి గాంధర్వ మావహించుఁ
బాడ్యమి యక్షసంబంధగ్రహంబును నమవసను బితృగ్రహమ్ముఁ జేరు
నాగగ్రహమ్ము పంచమిని బ్రవేశించు రాత్రులం దెప్పుడు రాక్షసగ్ర
హమును జొమ్ముఁ జతుర్దశియందు వాలు, నోలిని బిశాచమనునాలిగాలి యంచు
విజ్ఞులాడుదు రది యట్లె విదితమగును, బట్టినన్నాఁడు తిరిగిరాఁ బ్రబలమగును. ౭౩

సీ. డెబ్బదినాలుగై యుబ్బువెఱ్ఱికి దర్పణమున బింబంబు నట్లమలసూర్య
కాంతంబునందు భాస్కరతేజమట్లు శీతోష్ణము ల్ప్రాణులయెడలినట్లు
జీవుండు దేహాన నట్లెవారికంటికిఁ గనఁబడకుండఁ దానునివసించుఁ
దనకాశ్రయంబైన జనమునకుం గానఁబడదు చిత్రంబు దేవగ్రహంబు
మనుజునిస్పృశింపఁ దటుగానఁ జను నెఱుంగ, దేవతల నాశ్రయించి పర్తిలు గ్రహంబు
మానవులఁ బట్టునని జగన్మాన్యసుశ్రు, తంబుచొప్పు నెఱుంగుట తగవుగాదె. ౭౪

క. డెబ్బదియైదవ వెఱ్ఱియు, గుబ్బతిలున్ రోగజముల గుణము తెలుఁగకే
యుబ్బున గ్రహజము తెలుఁగక, తబ్బిబ్బులు వల్కు వైద్యతలపైఁ గినుకన్. ౭౫

క. డెబ్బదియాఱవ వెఱ్ఱియు, దబ్బాటునవచ్చు నాముదపు జిట్టెలు నా
ముబ్బెడు జొన్నయిలకలం, గెబ్బినచెయి కడిగికొనక గీటునఁబుచ్చున్. ౭౬

సీ. డెబ్బదియేడవ నిబ్బరపువెఱ్ఱి పల్లెలపేదలఁ బట్టు వింత
గానెఱుంగన్ రాని గతి నాళ్లలోఁగూడు చుక్కబొమ్మనునట్టి మొక్కగింజ
లన్నంబుతో జీర్ణమగునప్పు డింటిలో నందఱునొక్కమా ఱవనిఁబడుదు
రన్నంబునిని చేని కరిగినకాఁపును గట్టుపైనొరగు మైకంబుగప్పి
తెలిసి పొరుగింటివారలు చిలుము గిలము, పట్టి త్రావించి కక్కింత్రు వాంతియైన
శాంతినొందును దిక్కగింజల ప్రభావ, మలఁతయేగాని హానిలేదందువలన. ౭౭

సీ. డెబ్బదియెన్మిదై యుబ్బువెఱ్ఱిజనింప నాగమ్మకాకియ ట్లఖిలదిశలఁ
ద్రిమ్మరుఁ బిసవెఱ్ఱి తిరిపెగానింగొల్చు దేవుఁ డాతండని దేవురించు
వెనువెంటఁదిరుగుచు వెతిపదాల్పాడు చొడలెఱుంగఁనీని జడలపత్రి
గంజాయిచిలుము ప్రఖ్యాతిగాధరియించు నెంగిలియనకిచ్చు నెల్లవారి
కెడఁదయొండి నిద్రయుడిగి జ్ఞానముపోయి, కూడుగుడ్డఁ గోంపఁ గొమ్మవిడిచి
జ్ఞానహీనుఁడయ్యుఁ జ్ఞానియంచజ్ఞుల, వలననెన్నఁబడుచు బ్రదుకునతఁడు. ౭౮

సీ. డెబ్బదితొమ్మిదై డీల్పడఁజేయు నా వెఱ్ఱియెట్లన్న భావిగతి లెస్స
యోజనసేయక యువతులు యువకులు నొడలెఱుంగక తమయొద్దనున్న
నగ లెల్లకాలంబుఁ దెగనమ్ముకొని తినఁజాలునంచని యిట్లె సౌఖ్యముగను
దేహముండుననటంచుఁ దెగదెంపులైపోయి యిద్దఱలో నెవ్వరేని మడిసి
కులపుగుణమును జెడిబంధుగులకు దూర, మై బలంబును గోల్పోయి యైనవారిఁ
గానివారిని యాచించి కాని కూళ్లు, నెంగిలాకులు దిక్కుగాఁ గ్రుంగుగాంత్రు. ౬౯

గీ. ఎనుబదవవెఱ్ఱి వెఱ్ఱియెత్తినశునకమొ, నక్కయో కఱచిన యట్టినరుఁడు కుక్క
యట్లు నక్కనుబోలెఁ దానఱచుఁ గఱచు, నతఁడు గఱచినవానికి నట్లెయగును. ౭౦

క. ఎనుబదియొకటవ వెఱ్ఱియు, మునగయు నానుగము పుచ్చమున్నగునవిచేఁ
దనిచెప్పక యమ్మినఁగొని, తినఁ గా జనియించు నొడలు తిరుగుం గ్రక్కున్. ౭౧

క. ఎనుబదిరెండవ వెఱ్ఱిఁ గ, ననగుం బాత్రములశోధనంబున లోపం
బునఁ దగరము పూఁతచెడం, గను నలఁతయకాని కీడుగలుగదు దానన్. ౭౨

క. ఎనుబదిమూఁడవ వెఱ్ఱియుఁ, దనవంశమునందుఁ దొల్లి తాతకొ మఱియుం
జనకునకో పైత్తభ్రమ, దనికినఁ బారంపరీగతంబునఁ దనకౌ. ౭౩

క. ఎనుబదినాల్గవవెఱ్ఱి జ, ననమొందుం బెట్టుమందునను, నమరాగం
బునుగోరి వెఱ్ఱినీళ్లం, దునఁజేరిచి స్త్రీలువెట్టుదోషమువలనన్. ౭౪

క. ఎనుబదియైదవవెఱ్ఱి, త్తును దనకూఁతుపయిఁ బ్రేమతో నుండుటకై
శునకపుఁబాలఁ గలపియు, ల్లునకత్తె యొసంగుచుందులోసంద్రు జనుల్. ౭౫

క. ఎనుబదియాఱవ వెఱ్ఱియ, దనుగని యెఱనీళ్లుసుట్టి దారినడుమఁ బో
సినదెఱుఁగక త్రొక్కినకత, మున వచ్చునటంద్రు విషయమెఱుంగుబుధుల్. ౭౬

క. ఎనుబదియేడవ వెఱ్ఱి ప్ర, జననంబగుఁ జేఁతఁబడుల జడజనకృతులన్
జనుఁజెడిపి యొట్టుమారియు, ననఁ జిల్లంగియననిట్టి వందలివికృతుల్. ౭౭

క. ఎనుబదియెనిమిదియవవె, ఱ్ఱిని గొనితెచ్చికొనవచ్చు ఊపునమస్తల్
దిని మూత్రపాన మొనరిచి, యని యనియొద రద్ది నమ్మనగునో కాదో. ౭౮

క. ఎనుబదితొమ్మిదియవవె, ఱ్ఱిని జెప్పెదు రజ్ఞజనులు వ్రేలొత్తటనుబె
ట్టి నితాంతము పొరటలుద్రి, ప్పినకతమునఁ బుట్టునంచు విదితంబె కదా. ౭౯

సీ. తొంబదియవవెఱ్ఱితోఁచును ధూమ్రపత్రము నుపయోగించు ప్రజలయందు
నమలెడువారికి నస్యము వేసెడు వారికిఁ బొగద్రావువారి కెపుడు
రుచిచెడునాల్కనేత్రు విఱిగిపోవు హృత్పీడ కంపము కార్శ్యవికృతరేఖ
లొదవు నొడలు ద్రిప్పు నోష్ఠంబునలుపెక్కు దంతముల్గాటునఁ గాంతియుడుగు

రాగిమీసములగును వక్త్రమ్ముదుష్ట, గంధయుతమగు నాసికారంధ్రరోగ
మబ్బు నదిలేకయుండిన నష్టమైన, వారియొద్దను జేరఁ జాఁపవలసివచ్చు. ౯౦
క. తొంబదియొకటవ వెఱ్ఱిక, నంబడుఁ దొలిమేనఁ జేసిన పనులఫలమిం
దుంబంచిపడువఁగా జ, న్మంబాదిగ మూఁగ చెవుడు నరులందొకటన్. ౯౧
క. తొంబదిరెండవ వెఱ్ఱియ, నంబడు మున్నెపుడొ తానొనర్చినయద్దా
ష్ట్యంబిపుడుదోఁప ప్రేలుము, ఖంబుననిడికొఱికికొనుట కసరుట గుఱిగాన్. ౯౨
క. తొంబదిమూఁడవ వెఱ్ఱి క, నంబడినవి యెల్లనుంగొన మనోదార్బ
ల్యంబును ధనలోభంబును, రింబఁగను వెఱ్ఱియనఁగ వృద్ధిగనుఁగనన్. ౯౩
క. తొంబదినాల్గవ వెఱ్ఱి వి, సంబడు ద్యూతోత్థమయి ఘనవ్యయఫలమై
యింబడరు పండితులనే, వెంబడు నీవెఱ్ఱి మిగత వెఱ్ఱులగెలుచున్. ౯౪
క. తొంబదియైదవ వెఱ్ఱి జ, గంబున మృగములను బక్షిగణమును దినశే
షంబయిన మాంసమును భ, క్ష్యంబులు ఫలములును దినఁగ సంభవిలుఁగడున్. ౯౫
సీ. తొంబదియాఱయితోఁచెడు వెఱ్ఱి చిత్రంబయినది దానిరాకవినుఁడు
స్థిరముగాఁ గూర్చుండఁ దీరదు తీర్థాదు లరయఁ బుట్టించు వృథానురాగ
మేగు వినోదము లీక్షించి యానంద మందుచుఁ దలద్రిప్పి యవనిఁబడును
మొగమున నీరుచిమ్ముదురు కొందఱు చెవుల్ మూయుదు రిఁకఁగొంద ఱీయవస్థ
యేటి కెఱిఁగియుండి యిటు రాఁగఁ గర్మమా, యైనయింటిబిడ్డ యనుభవంబు
తప్పదంద్రు ప్రబలి తలనిండ బొప్పులు, దేహమెల్లఁబుండ్లు దేఱియుండు. ౯౬
సీ. తొంబదేడవవెఱ్ఱి స్తోత్రపాత్రంబగు నిదురపోతుతనంబు నెగడునందు
నొక్కఁడు నిద్రలో నొడలెఱుంగకలేచి పనులుచేయును జేసి పండుకొనును
చెట్టెక్కికాయలు చిదిమితెచ్చును నష్ట*మెలఁకువవచ్చెనా మేదినిఁ బడు
నింతకరోటెను జిత్ర మేఁబండ్రుఁ దొంబండ్రు నేకకాలంబున నేగి పగలు
చేసివదలినట్టి శేషకార్యంబులు, తీర్తు రిండ్లు బండ్లు దేవగృహము
లద్భుతముగ మరల నందఱు నిద్రింతు, రెల్లవారుఁ బొగడఁ దెల్లవాఱి. ౯౭
సీ. తొంబదియెన్మిదై యింబడరెడు వెఱ్ఱి పైత్తలక్షణమందు బ్రాహ్మణులును
దయ్యమంచును నొక్క దద్దమ్మకా ల్పట్టుకొన వాఁడు మేఁకనుగోసి దాని
ప్రేవులురోగికిఁ బేరులుగావైచి కల్లుముంతలుదెచ్చి కాటినిప్పు
రగిలించి పొగవైచి రక్తంబుబొట్టిడి పద్మముల్ వైచి సబ్బండు బూతు
లాడిదయ్యముఁ దిట్టుఁ దానలచి బింది, నాదమొనరించి జడఁగోసి నాల్గనడుమ
దారిలోఁ బాఁతిపెట్టు నందఱునుదాని, మీద నొకరాయివైచి యుమ్మెదరునిచ్చు. ౯౮

సీ. తొంబదిపైనొక్క తొమ్మిది సంఖ్యవె ట్టియగుఁ జేలునకుఁ జెట్టికిని ముందు
పాముకాటునకుఁ జింతామణియని నాల్గు త్రేళ్లఁ జేపట్టిపట్టించుఁ బాముఁ
గఱపించికొండు వేగమ కుదించెడ నీశ్వరివేరుగలపది చపుక చెమరుఁ
గాకిగూఁడును బెట్టఁ గంటిని సంజీవి పుల్లచూరునఁ దోప నిల్లుగాల
దేటిలోవేయ నెమరిఁదు నిట్టుబొల్లి. కాసునకు గుల్లకుసు నమ్ము మోసగాండ్రఁ
బట్టి ప్రశ్నించిశిక్షింప కట్టెవిడిచి, పెట్టి పేటెత్తఁజేసెడు పెద్దరియది. ౯౯
సీ. నూఱవ వెట్టి వేయాఱు ప్రకటనపత్రికలతో నూరెల్లఁదిరిగి కమ్మ
నూనె మందారపునూనె కుంతలశోభి తెల్లవెండ్రుకలెల్ల నల్లపడు న
కాలపునరనిల్పు రాలెడు వెండ్రుకలనునిల్పు బట్టతలలను మొలచు
మెదడును బలపర్చు మేధాభివృద్ధియౌఁ గన్నులం జలు వెక్క ఘ్రాణతర్ప
ణంబటంచును బల్కు జనంబుఁబట్టి, యెవ్వరికి గుణమిచ్చెరా యెచటఁజూపు
డబ్బులాగెడు యంత్రమా జబ్బుచేయుఁ, గన్నులనునంచుఁ దిట్టని ఘునునికెత్తు. ౧౦౦

ఇది ప్రథమశతకము.

ద్వితీయశతకము.

గీ. నూటయొక్కటియగు వెట్టి నోరనురుఁగఁ, గ్రమ్మఁబడియున్నశవముపైఁ గన్నుబఱపి
వేఁపకొమ్మను వేమఱువిసరునపరి, శుద్ధవాగ్గహ్వరుని బట్టిచుట్టుకొనును. ౧౦౧
గీ. నూటరెండవ వెట్టి జనులనుబట్టు, వస్తువులు పోవనొక కుఱ్ఱవానిఁదెచ్చి
యంజనమువేసి వానిచే నయినవారి, దొంగలుగఁజెప్ప నుంకించుటం గడంగి. ౧౦౨
గీ నూటమూఁడవవెట్టి చెందును బ్రజలను, వైద్యుఁడుగుదుర్పఁజాలని వ్యాధి రక్ష
ప్రోగుగట్టిన రక్షతో బొట్టుపెట్టి, మంత్రపున్నీరు ద్రావింప మానుననిన. ౧౦౩
గీ. నూటనాల్గవవెట్టి యంధుండు కలిక, మొసఁగుచోటను నరుదెవుల్ముసరి యొక్క
సారిదినువెజ్జు జీర్ణరసాయనమ్ము, లొసఁగుచోటను దాండవ మొప్పఁజేయు. ౧౦౪
గీ. నూటయైదవవెట్టి ప్రానునుజనులకు, మన్నరూపాయలొసరింప మావిమొక్కఁ
బాఁతికాపింప నదిమంత్రబలమటంచు, గారడీని స్తుతించెడు కారణమున. ౧౦౫
గీ. నూటయాఱవవెట్టి జనులనుబట్టు, సృష్టియప్పటినుండియు స్పష్టముగను
జూచుచును గారడియొనర్చుచోట డోలు, గొట్టనులుకుచుఁ బడినవ్వుకొనెడునపుడు.
గీ. నూటయేడవవెట్టి చెందును మనుష్య, కోటి నొకయాట చూడంగఁగూడి యేమి
యీయకయపోవువారి మన్నెత్తిపోసి, తిట్టునాతనితిట్లు మతింపమన్న. ౧౦౭

గీ. నూటయెనిమిదవవెఱ్ఱి తేటపడును, బొజ్జదండాలఁ దిరుపతి పోవ మ్రొక్కు-
కొంటినని వచ్చి యొకరేణిగుంటవాఁడు, సీతపురివీథులను దొర్లు వేళ నమ్మ. ౧౦౮

గీ. నూటతొమ్మిదియవవెఱ్ఱి నూలుపట్టు, నరులలోపల నేడుగొండలకు బాబు
భిక్షమెత్తుమరమ్మని శిక్ష చేసె, ననుచుఁ దిరిసెడు జను నమ్మునట్టివేళ.

సీ. నూటపదవవెఱ్ఱి వాటపూ నోటితాళములతోఁ బసుపువస్త్రములతోడ
గొడుగులతో స్వామినామకులతోఁ గుటుంబములతో నూరూరువచ్చి గరుడ
వాహనంబునకని ప్రాఁతయిత్తడి సెబ్బె గరిటకాఁడెయుఁ జిల్లికంచములను
దండుచుండఁగ నమ్మి తమపేరు వారిపుస్తకములో నెక్కుట ధర్మమనుచు
నట్టుకలమీఁదికెక్కి యందందువెదకి, తెలివితేఁటలలోఁగూడఁ దిరిపెగాండ్ర
కన్నివస్తువు లర్పించు నట్టియూహ, చాలమనుష్యుల హృదయసద్మములను. ౧౧౦

సీ. నూటపదునొకం డనుచు రొక్కవెఱ్ఱిని మేమైదుగురము నైజాముసీమ
లోసేద్యమొనరించి, వాసిగాంచితిమి కృష్ణానది వెల్లువ సదమదంబు
చేసెఁ బంటల సొమ్ము చెల్లింపఁజాలని కతమునఁ దురకలు కట్టి కొట్టి
మాతల్లిసంద్రుల మర్యాదపోకార్చి బందెలో వైచిరి వారిని విడి
పించుకొనఁగోరి వెడలి మీపేరువినుచు, వచ్చినామిందుఁ గులవృత్తి వదలలేక
నాఁగలిని సంకెలలఁ దాల్చినారమంచు, ముష్టియెత్తెడువారి నమ్ముసమయమున. ౧౧౧

సీ. నూటపండ్రెండుగ నుతియింపఁబడు వెఱ్ఱి మూఁగవాఁడని చిన్నపుడె జనకులు
మరణించి రని వానిమహనీయగోగృహధనధాన్యములు పరులైరనియును
నాలుక ఘుద్దయినది వైద్యులెందఱో యత్నించి విఫలప్రయత్నులైరి
యని పెండ్లిగానిచిన్నది చెల్లెలున్నది కట్టుదప్పును బెండ్లి గాకయున్న
ననుచు ఘనుఁడెవ్వఁడో జాలిగొనియొసంగి, నట్టు కాగితమూరూరఁ జుట్టిచూపి
యందఱను వేఁడికొనుచు ధనార్జనంబు, చేయుదాంభికుదయఁజూడఁ బోయిరేని. ౧౧౨

గీ. నూటపదుమూఁడవదయాచును దగువెఱ్ఱి, యొంటిఁగడు మన్నెములకేగియున్నయపుడు
పాండవులపేరఁ బరఁగెడుకొండరాజు, లొప్పమియొనర్ప మతిచెడియున్నయెడల.

సీ. నూటిపైపదునాల్గునుగ నెన్నఁదగు వెఱ్ఱి నెలుకలదానికి నెలుఁగుఁజేసి
బిడ్డలకైమందు వేఁడినఁ గుంచెఁడు బియ్యమ్ము దెమ్ము నే నయ్యగారి
కారగింపఁగఁ బెట్ట నందు మంత్రించెద నని బియ్యపుంజేఁటయందుఁ బెద్ద
యొమ్ముకఁ బెట్టి యట్టిటుఁద్రిప్పికొనిపొమ్ము నా నిసీ యెముకుంచినవి వలువదు
తీసికొని పొమ్ము మాయత్త తెలిసెనేని, తిట్టునన నేను దినరాదు బుట్టపెరుఁగుఁ
బుంజులే దని బెదరించు మోసగత్తె, వదలినంజాలునని పంచు వనితఁబట్టు. ౧౧౪

గీ. నూటపదునేను గాఁగ నెన్నుదురు వెట్టి, నాఁడువారలవలె వేష మాభరణము
లాఁడుచేష్టలు స్వరమును నాట పాట, లమర రెంటికిఁ జెడుమను ష్యాధములది. ౧౧౫

క. నూటపదాఱవ వెట్టిగఁ, బాటింపన్వచ్చు నొక్కవాఁ డేసరకో
నాటుకొని యమ్మ నిల్చిన, చోటన తా నదియ యమ్మఁ జూపిన నరుని౯. ౧౧౬

క. నూటపదేడవ వెట్టిగఁ, జాటింపందగును ధనికుసాటికిఁ దాను
న్నీటగు వేషము దాలుప, మీటుగ స్థలభాండశుద్ధి మిడిసి పడునరు౯ ౧౧౭

గీ. నూటపదునెన్మిదవ వెట్టి పాటసభలు, నాటకమ్ములు నచ్చుయంత్రములు మళిగ
లాకరివెనుపోటుగాఁ బెట్టి యోర్వలేక, నష్టమునుబొంది చెడుగర్వఁ గష్టపెట్టు. ౧౧౮

గీ. నూటపందొమ్మిదవ వెట్టి నుఱుముసేయు, మానవులను మశూరిలో మాంసగతము
నస్థిగత మగుపోఁతచే నలఁతవెట్టి, గంగవెట్టి యటందు రొకానొకతతి. ౧౧౯

గీ. నూటయిరువదియగు వెట్టి సుత్యుఁడగును, ముసలి యైనకొలందిని గసరుపుట్టి
యింట నుండక కొడుకులయిచ్చ మెలఁగ, కదియొసంగ రిదియారం చఱచునతఁడు.

గీ. నూటయిరువదియొకటి యంచును వచింత్రు, వెట్టి నద్దానఁ దనవైన వేషభాష
లకు విరుద్ధుని జనకుని లాఁతివార, లడుగ సేవకుఁ డని పుత్త్రుఁ డనినయెడల. ౧౨౧

గీ. నూటయిరువదిరెండనునుడికి వచ్చు, వెట్టి తలిదండ్రులకుఁ దిండిపెట్ట కడిచి
బిచ్చ మెత్తంగఁ జేయుచు వ్రీడ లేక, పెద్ద నని సంచరించు పాపి దగు చేష్ట. ౧౨౨

గీ. నూటయిరువదిమూఁ డటందు రొకవెట్టి, నింట నిల్లాలిచేతఁ జేయించి భక్ష్య
ములను గొనిపోయి కులటలముందు వెట్టు, సిగ్గుమాలిన దుర్ధనిచేష్ట లరసి. ౧౨౩

గీ. నూటయిరువదినాలుగై నుతికిఁ బాత్ర, మగు నొకానొక వెట్టి నన్యధనహరణ
మొనరిచిసుదూరమేగియందుసుఖుదొరఁగి, నట్టులూరుచేత వ్రాయించునధము బ్రదుకు

గీ. నూటయిరువదియైదగును మతియొక్క, చిత్రమగు వెట్టి యప్పులుచేసి తీర్ప
నిష్టపడక మృతుండయ్యె నీతఁ డదిగో, వల్లకా డనఁ బరుల సేర్పుటిచెనేని. ౧౨౫

గీ. నూటయిరువదియాఱు వినోదకరపు, వెట్టి యవివాహితుఁడు రేపు పెండ్లమునకుఁ
దద్దినము మించి వచ్చితి దవ్వు గ్రామ, ము నుచు యాచింప నిజ మనికొనునరులది.

గీ. నూటయిరువదియేడగును బహురమ్య, మైన వెట్టి యొకానొక యతివ యొక్క
యతఁడు దంపతుల మటంచు నడుగవత్తు, రర్థిమై వారి నెఱుఁగని యతని దరయ.

గీ. నూటయిర్వదియెన్మిదౌను గడు వెట్టి, బీదలము పెండ్లి యని యొక్క పిల్లఁ బెండ్లి
కూఁతు నొనరించి తెచ్చిన గుఱుతుపట్టు, నేర కది నమ్మి ధనమిచ్చువారిఁ బట్టు.

గీ. నూటయిరువదితొమ్మిదై నొడువఁబడును, వెట్టి పలువురు పుట్టిరి పెరిఁగి చచ్చి
రచ్చిరా దాత్మధన మొరు లిచ్చుదాన, ముక్కుఁగుట్టింతు బిడ్డ కన్నులుచ నమ్మ. ౧౨౯

2

గీ. నూటముప్పదియవవెట్టి సతికి నెక్కు, నొక్కవస్త్రంబు నద్దెకు నొకనియొద్దఁ
బుచ్చుకొని దీని భార్యకై పుచ్చికొంటి, ధనము లోటయ్యె నన నమ్ము దాతపట్ల.

గీ. నూటముప్పదియొకటని పాటికెక్కు, వెట్టి మసిబొగ్గుఁబోలిన పెండ్లికొడుకు
రత్నపుత్త్రికయౌ వధూరత్నమందు, నాసపడి యత్నమొనరించు నక్కతమున. ౧౩౧

గీ. నూటముప్పదిపైని రెండుగ గణింత్రు, వెట్టిఁ దమలోపములఁ గట్టిపెట్టి యొరుల
లోపముల నెంచువారి నీలోకమందు, నెఱుఁగ కజ్ఞులు గావింతు రిట్టితలఁపు. ౧౩౨

గీ. నూటముప్పదిమూఁడగు మేటివెట్టి, నరులఁ బట్టినఁ దమ కట్టినాతి దొరక
దని విచారింతురు కురూపు లతివమాత్ర, మాసచేయదొ సుకుమారునందు మదిని.

గీ. నూటముప్పదినాలుగందు రొకవెట్టి, ధనము చూపించి మోసపుచ్చినను రూప
మగపఱచి వంచనమ్మున నగడుసేసి, నను భువిని లోఁగి చెడినట్టిజనుల నెంచి. ౧౩౪

గీ. నూటముప్పదియైదని నుడువఁబడిన, వెట్టి యొక్కటిగల దందు వెతలు గుడుచ
ధనము నింధనములఁబోయ మనసుచెడఁగఁ, బ్రాణములువీడఁదను దానయత్నపడును.

గీ. నూటముప్పదియాఱని నుడువువెట్టి, చేటుగల పని యొరులకుఁ జెప్పనుండి
తాను గనుమూసికొని పాలుద్రావుపిల్లి, పోలికనిఁ దప్పియన చేయుపురుషుఁబట్టు.

గీ. నూటముప్పదియేడు గణుతికెక్కు, వెట్టి కాఁకరకాయనా వెక్కిరించి
తాను గీఁకరకాయనా ధరణియందు, నరయు రసికులు గాంతు రీ యద్భుతంబు.

గీ. నూటముప్పదియెనిమిది గాటమైన, వెట్టి వచియింపఁదగు దేహవికృతి మాట
పలుచుకొనితానుసుకృతినాఁబరఁగజతన, మొసరిచెడువాడుపడుకష్టమునుగనుఁగొని.

గీ. నూటముప్పదితొమ్మిదందు రొకవెట్టి, ముసలితనమునఁ బరిణయమునకు నెంచి
పితృపితామహవర్గ మీ విధముగానె, చేసి రని తన దేహపుష్టిని వచింప. ౧౩౯

గీ. నూటనలువదియవవెట్టిఁ బాటిసేయు, దురు వరుఁడు దాను సూర్యచంద్రులనునింటఁ
గట్టివైచెను నావెనుకటియతండె, యింతగలవాఁ డనఁగ బిడ్డ నిచ్చిరని. ౧౪౦

గీ. నూటనలువదియొకటి కుంటులును గ్రుడ్డి, వారునగు కన్యకలను సువస్త్రపుష్టిఁ
బెండ్లిచేయించి వరుఁడేడ్వఁ వేయిగొనుము, మంచిపిల్లను బెండ్లాడుమ యనువెట్టి.

గీ. నూటనలువది యవల రెండుగను వెట్టి, నెంత్రు తొలుత నె లోపము లిట్టి వనుచుఁ
బెండ్లి కాకున్న గంగలో వేయవలయు, ననుచు బతిమాలి వరుఁ దెచ్చిరైన యెడల.

గీ. నూటనలువదిమూఁ డటందు రొకవెట్టి, గ్రుడ్డితిమ్మన్నభట్టుపుత్త్రునకుఁ గూఁతు
నిత్తురే యని వంచించి యేసమాన, మనుచు వాదించుకొనువారి యాగడంబు. ౧౪౩

గీ. నూటనలువదినాలు గంచు నగువెట్టి, చక్కనొకన్యపెండ్లిలోఁ జవటకాళ్ల
పిల్ల కొకదాఁటఁబోయెడు భిక్షుచేతఁ, బుస్తెకట్టింప నగ సదాముత్తయిదువ. ౧౪౪

గీ. నూటనలువది యైదంచును దగువెట్టి, పుడమికకో తడకుకొ వాదుపుట్టి నతివ
విడిచి దేశాంతరముపోవు విభునికతన, నిత్యసౌభాగ్యవతి యగునెలఁతఁ బట్టి. ౧౪౫
గీ. నూటనలువదియాఱటందు రొకవెట్టి, నప్పుసప్పులు చేసి నీ టనుభవించి
యీఁగఁజాలక కాశిరామేశ్వరములు, లేచిపోయెడు దుర్బుద్ధి లేమపోట. ౧౪౬
గీ. నూటనలువదియేడునా నుతికిఁబాత్ర, మయినవెట్టిని వినుఁడు తా నన్యజనుల
భూము లన్నియుఁ ధనువనిపులిమిపుచ్చి, యప్పుగొని తెచ్చియొగఁబెట్టు నధముఁడున్న.
గీ. నూటనలువదియెన్మిద న్నూటివెట్టి, యొరులసొమ్ములు గొని తన కున్నదెల్ల
భార్యపేరను వ్రాయించి పాండిచేరిఁ, జేరి మూఁడేండ్లపిదప వచ్చిన యతనిది. ౧౪౮
గీ. నూటనలువదితొమ్మిదౌ కాటువెట్టి, యప్పుదీర్పక సన్న్యాసమంది యాలు
బిడ్డలను వెంటఁగొని భిక్షవేళ నిచ్చు, దక్షిణల వారిఁబెంచెడుధన్యుఁ జెందు. ౧౪౯
గీ. నూటయేఁబదియవవెట్టి నుడువఁదగదె, చిల్లరప్పులకై యాస్తి చెల్లిపోవ
నప్పుబాధలు పడలేక యపుడు కన్నుఁ, దెఱచి విషభక్షణంబునఁ దెగినయొడల. ౧౫౦
గీ. నూటయేఁబదియొక్కటౌను గన వెట్టి, యున్నయప్పుడు కనుగాన కూడినంత
నెక్కుడే నొక్కయుద్యోగ మిండటంచు, నెల్లవారలఁగని యాశ్రయించునపుడు.
గీ. నూటయేఁబదిరెండగును ధరనొక్క, వెట్టి కలిగియుఁ దినక వ్రేల్వెట్టిరొక్కె
నేతిగిన్నెకుఁ జూపుచు నీరసిల్లు, లోభివాఁడలసొమ్మురులు గొనిపోవ. ౧౫౨
గీ. నూటయేఁబదిమూఁడుగ నుడువరాదొ, వెట్టి నిల వర్తకములోన వేలకొలఁదిఁ
జేర్చి భార్యకు నగలుగాఁ దీర్చి సభల, రిక్తుఁడ నటంచుఁ బలుకుటు వ్యక్తపఱుప.
గీ. నూటయేఁబదినాలుగందు రొకవెట్టి, నెన్నిసారులా సభకెక్కి యొఱుకపటిశ
రిక్తుఁడ నటంచు వాని కాస్తికి బిడ్డ, నీయఁగానెన్న నందు గ్రహించుకొనుఁడు.
గీ. నూటయేఁబది వెనుక నేనుగ గణింత్రు, వెట్టి నొకరిని గాదని జుట్టుకొనఁగ
రాశి దిరుగఁగ నంగవస్త్రంబుఁ జుట్టి, యెత్తలే కీడిగిలఁబడు హీనుఁగాంచి. ౧౫౫
గీ. నూటయేఁబదియాఱంచును వచియింత్రు, గిటుకులను మర్మములు నెఱిఁగియు ధనంబు
కొలఁదికిని మీఱియుండియుఁ గుదురుపాటు, లేక వాణిజ్యమునఁబెట్టి లేమివడిన.
గీ. నూటయేఁబదియేడగును మఱియొక్క, వెట్టి దలవెంద్రుకను ముడివెట్టి కొండ
నాఁచికొనఁ జూడఁ బెద్దకుండల కెసల్లు, వెట్ట నెంచిన సాగక వెతలుగుడుప. ౧౫౭
గీ. నూటయేఁబదియెన్మిదౌను వినుఁడొక్క, వెట్టి యత్యాశచేత నీవిశ్వమెల్ల
నొల్లుకొని బుగ్గనిడఁజూచి డిల్లపోయి, చదికిలంబడి చెడునసజ్జనుని తెలివి. ౧౫౮
గీ. నూటయేఁబదితొమ్మి దన్మ సఖ్యయిట్టి, వెట్టిని దనది కూడును బెఱలదైనఁ
గుంభమనియును దలఁచి వాగ్డంభనమ్ము, నెఱపి వెఱపింపఁబోయి తా వెఱచెనేని.

గీ. నూటయఱువదియవవెట్టి నూలుప్రోగు, నకును గట్టువడంజూచు నరునిఁగొంటె
యుక్తులను గష్టపెట్టి నన్నూర్జితాత్ము, నాస్యరంగంబునను లాస్యమాడుచుండు. ౧౧౦

గీ. నూటయఱువది యొండుగాను నుతియింత్రు, పెండ్లివెట్టిని దీనిలో భేదములును
వివిధరీతులు వివరింతు నవహితమతి, నాలకింపుఁడు రసికాగ్రయాయులార.

గీ. నూటయఱువదిపైని రెండుగ మదింతు, రవని నొకవెట్టి నెవ్వఁడే నధికుతోడ
వియ్యమమరించుకొనఁగ నుర్విఁ దలక్రిందు, చేసి రొక్కంబు వెచ్చించుచేతఁ గనిన.

గీ. నూటయఱువదిమూఁడుగాఁ దేటపఱును, వెట్టి ధనధాన్యముల విఱ్ఱవీఁగుకతన
నధికకులుతోడ సంబంధ మభిలషించు, హీనకులు నెత్తికోలు మహీతలమున. ౧౧౩

గీ. నూటయఱువదినాలుగునుగ నెఱుంగుఁ, డొక్క వెట్టిని హీనుఁ డుద్యోగవశత
విశ్రుతుండయి తనబిడ్డ బీదవడిన, స్వకులునకు నీయ నలజడిపడున యేని. ౧౧౪

గీ. నూటయఱువదియైదగును దిలకింప, వెట్టి పైదానిభేదంబు విత్తవృద్ధి
విద్యనేర్చినకూఁతు నీవెఱచి బీద, యక్కకొడుకున కుంచుఁ గన్యాత్వముననె. ౧౧౫

గీ. నూటయఱువదియాఱగును దిలకింపుఁ, డొక్కవెట్టిని బీద కీనోపఁ డింతిఁ
గొడుకునకు ధనమిచ్చెదఁ గోరినంత, యధికకులులార బిడ్డనిం డనునదుండు. ౧౧౬

గీ. నూటయఱువదియేడగును విదితముగ, వెట్టి స్వకులజాతోడను బెండ్లిసేయ
నెంచ విద్యాధికత నొప్ప కింతిగోరు, నన్యకులు వేషభాషల నరసి యొకట. ౧౧౭

గీ. నూటయఱువదియెనిమి దందు రిటువంటి, వెట్టి బీదను దెచ్చి తా విద్యనేర్పి
బిడ్డ నీఁజూచుమగనికి నడ్డువచ్చి, యతివ ఘనకట్టియల్లుఁ డనవ్వఁడనిన. ౧౧౮

గీ. నూటయఱువదితొమ్మి దౌను సుతకిపు, పెండ్లియేటికి విద్యనేర్పింత మనుచు
బాల్యమునఁ బెండ్లిచేసిన భంగమనుచు. నిల్పియుంతురు విధి నాఁపనేర్తు రెవరు.

గీ. నూటడెబ్బదియవవెట్టి బోటి విధవ, కాకయుండునటంచుఁ జక్కంగ నెదుగు
వఱకు నిలుపుదురేని నాపైని గాదొ, బ్రహ్మగీఁతను దప్పింపవలఁతు లెవరు. ౧౨౦

గీ. నూటడెబ్బదియొకఁ డనందొఁచి పట్టు, బాలికల నమ్ముఁజూపిన వర్తనులను
బిడ్డలను సొమ్మునకుఁ గొను బేరగాండ్ర, మాఱుబేరము చేయుసమర్థులనిల. ౧౨౧

గీ. నూటడెబ్బదిరెండవ పోటువెట్టి, వత్సరమునకు నూఱురూపాయ లనుచు
నరువు లేదంచు భార్యకం దర్థమిచ్చి, తాను సగపాలుగొనునట్టి మానవునిది. ౧౨౨

గీ. నూటడెబ్బదిమూఁడగును దనభార్య, గర్భవతియైన బాలికఁ గనుమటంచు
నాదుభాగ్యంపుమల్లె యీనీదుగర్భ, మనుచు గర్భము ముద్దాడు నతనివెట్టి. ౧౨౩

గీ. నూటడెబ్బదినాల్గగును బెఱవెట్టి, వరుఁడు చదివెడునన్నాళ్లు వలసినంత
ధనమునిం డిందు శేరమంచనఁగనేమి, యనుచు వ్రేలెత్తుబెల్లము నడుగుచోట. ౧౨౪

గీ. నూటడెబ్బదియైదు నెన్నుదురు వెట్టి, నర్థవంతులు శుల్కంబు నడుగ కాత్మ
జులకుఁ బెండిలిసేయఁగాఁ జులుకఁదనము, తనకుఁ దాఁజేసికొనియెనం చనిహసింప.

గీ. నూటడెబ్బదియాఱగును విశదంబు, వెట్టి నాబిడ్డనిచ్చెదఁ గుఱ్ఱవాని
సీమకుంబంపి చదివింప సిద్ధపడుదె, యనుచు ననుముట్టుకొనకు మన్నతనియుక్తి. ౧౪౬

గీ. నూటడెబ్బదియేడగును గన వెట్టి, శుల్కమునుగొన్న నమ్మెదుచొప్పగాఁగ
నొరులనగి; యర్థవంతుఁడ నొక్కకొడుక, టనుచుఁ గట్నంబులడుగుటయందుఁ జొన

గీ. నూటడెబ్బదియెన్మిదై నూలుకొనును, దమ్ము లన్నలు లేకుండ ఘనము గలిగి
చదువుచున్నట్టివరుఁడు తా నొదవెనేని, కూఁతురు సుఖించు ననువారికోర్కి వెట్టి.

గీ. నూటడెబ్బదితొమ్మిదై నూల్కొనునది, వెట్టి ధనవంతుఁ డడుగుచు విత్తహీనుఁ
డడుగ, నవ్వులు, తనకేల యర్థ మొరుల, కేలవలదొ విచారింపుఁ డొలిదీని. ౧౪౯

గీ. నూటయెనుబదియావెట్టి నుసలనీయ, దత్తి లేకుండవలయును నాఁడుఁబడుచు
లుండఁగూడదు చదువొండె నొండెయర్థ, మున్నవరుఁ దెమ్మనెడు తల్లియూహయేచి.

గీ నూటయెనుబదియొక్కటై నొడువఁదగిన, వెట్టియిది పెండ్లియైనంతఁ బెండ్లికొడుకుఁ
జదువుమిష నిల్లటము దెచ్చి జనకులందు, భేదభావంబుఁ బుట్టించు పెద్దలందు. ౧౫౧

గీ. నూటయెనుబది పిదప రెండుగ నెఱుంగుఁ, డాత్మజకు భూషణమ్ములు నమ్మకైదు
నాళ్లలాంఛనములు రెండునదలబండ్ల, యద్దె ఖండించుకొనువారి యగడువెట్టి. ౧౫౨

గీ. నూటయెనుబదిమూఁడగును మహినొక్క, వెట్టి మేళము పల్లకి వీణపాట
హరికథలు గాక పెండ్లివా రందఱకును, వెండిపువ్వులపీఁటలం దేం డటన్న. ౧౫౩

గీ. నూటయెనుబదినాల్గగును మఱియొండు, వెట్టి యల్లుఁడు ఫలహారవేళ రాఁడు
పంపెదరె బావగారు నా భాగుగాదు, నేను బంపుట రం డెవరేని యనిన. ౧౫౪

గీ. నూటయెనుబదియైదగును గనుఁ డొక్క, వెట్టి విడిదెకు రా రొకవేళనైనఁ
జాకలియు మంగలియు నిన్నుఁ జాఁపనేన, వైచికొంటి నటం చాడువానియందు.

గీ. నూటయెనుబదియాఱగును దెలియుండు, వెట్టినొకదాని విడిదెలో వేఁడినీళ్లు
లేవు చాకలి బట్టలరేవు లేదు, కట్నములవేళఁ జూడుఁ డింక ననునప్డు. ౧౫౬

గీ. నూటయెనుబదియేడగును బరికింప, వెట్టి వేఱొండు చాకలి విసరవేర
మంగలి కాళ్లుపిసుకు మం చంగలార్చు, తిండిపోతులమేళంబు తెండుచోట. ౧౫౭

గీ. నూటయెనుబదియెన్మిదౌను వివరింప, వెట్టి భోగముచానపై వెట్టిచూపు
పఱపి పరుఁ డని యదియెంచి వందనంబు, చేయమిని గిన్కఁబోయెడు చెడుగునందు.

గీ. నూటయెనుబదితొమ్మిదై నుతికినెక్కు, వెట్టి యల్లుఁడు మేళము విడిచి యిపుడె
వెళ్లె మడిగట్టుకొన వానిఁ బిలువ రంచు, వరునిజనకుండు కసరు నవసరమునను.

సీ. నూటతొంబదియయ్యెను వినుం డొకానొక వెట్టిని భుజియింపఁ బిలువవచ్చి
వంటలైనవి రెండు పొరులందఱు వచ్చి రనిచెప్ప మీ రేగుఁ డందఱు నిద
కొనివత్తు నని పెండ్లికొడుకు తండ్రియన మీ కేల యాపని వారి నేల పిలువ
నీరు మర్యాదపోయెను రేపు కాకిచే వార్తపంపరె మెత్తపడఁగరాదు
పెండ్లిబిగువులు నడకలుఁ బ్రిదులరాదు, చెంబులును బట్టుపంచెలు జేతఁబట్టు
కొనిరొపోదుము బ్రాహ్మణు ననుపలేదు, చూచితిరె యని జామాత శోకమంద.

మత్త. నూటతొంబదియొక్కటయ్యెను నూతనంబగు వెట్టియే
చోటలే దిటు లక్కపానుపు చోద్య ముంగర మీయరా
మాటలాడక లేచివచ్చును మంచిపెండ్లికుమారుఁడే
సాటివచ్చెను మామ కిల్లుఁడు చాలునంచని పల్కెనన్. ౧౯౧

మత్త. నూటతొంబది రెండు గాఁగ జనుల్వచింతురు వెట్టి నీ
పీటఁగాని మఱొక్కచో నిదివింత పానుపుమీఁది దే
పాటిదేనియు నాఁడుబిడ్డను వచ్చు దుప్పటి చాకిదా
మూటఁగట్టెను పెండ్లిలాంఛనముల్ త్యజింతురె యంచనన్. ౧౯౨

మత్త. నూటతొంబదిమూఁడుగాఁగ మనుష్యు లెంచెడువెట్టి చెం
డ్లాట జూదము లాడరేకద యత్తపై మఱఁదింద్రపైఁ
బాటపాడరు పెండ్లికూఁతురు పాట లెంతవినోదమే
వాటమే భుజియించి మిన్నక పండుకొందురొ యందురేన్. ౧౯౩

మత్త. నూటతొంబదినాలుగౌను వినుండు వెట్టి నిదేమిటో
పాటపాడినఁ దిట్టు వెంకను భర్త స్త్రీలకుఁ బెండ్లిలో
నాటవిద్య విలాసమౌను గురమ్మ పాటలపుస్తకం
జేటికే నరసమ్మ పాడవె యేమి సిగ్గని పల్కుచోన్. ౧౯౪.

మత్త. నూటతొంబదియైదు గాఁగ మను న్వినోదపువెట్టి యి
ప్పాట సెప్పుడు నాఁడువారల ప్రక్కప్రక్కల నుందురే
పాటిగా మగవారు బోగమువాండ్రమేళము చూడరా
దోటు జంకక చెప్పవే మఱియొక్కపాటని పల్కుచోన్. ౧౯౫

మత్త. నూటతొంబది యాఱటంద్రు వినుండు వెట్టిని చెల్లరే
మాటలాడకుఁ డమ్మ చెప్పను మామ్మ చెప్పవె బావతో
పాటువచ్చితినం చదేమిటి బావపే రివరంచు న
య్యాటలాడుచుఁ దల్పుదగ్గఱ నమ్మలక్కలు నిల్చుటన్. ౧౯౬

మ. నూటతొంబదియేడుగాఁగఁ గొనుం జగం బొకవెట్టి నం
డాట గందవొడుల్ వసంతము లాడి కేరుచు సంతలో
నాటుకొన్న విచారముల్ నయనంబులం దడివెట్టుచుం
బాటపాడుచు నప్పగించెడు వారిమోముల దైన్యముల్. ౧౯౭

మ. నూటతొంబదియెన్మిదైనది నూత్నమా నొకవెట్టి యా
ర్భాటమై యిరువంక వేడ్కలు వైభవంబులు చెల్లియుం
బాటకుల్ రజకుండు మంగలి బానిసల్ దనయింటిలో
దీటుకోఁ బనిచేయుసంగతిఁ దెల్పినం జెవికెక్కదేల్. ౧౯౮

మ. నూటతొంబదితొమ్మిదైతగు నూత్నబంధుజనంబు లీ
పాటలాధరభర్త యెవ్వఁడు వానిమానిని యెవ్వరో
తేటయౌ నిపుడంచుఁ బ్రక్కలఁ దీర్చి చూచిన సంపతీ
వీటికాగ్రహణంబువేళను వెట్టి యిద్ధముగా మహిన్. ౧౯౯

సీ. ఇన్నూఱవదివెట్టి యిబ్బంగిఁ బెండిలి పరఁగిన వెన్క సంబంధు లొకటఁ
జేరి బావా యొద్దుఁజేరితి మీరైదు నాళ్లు నేఁ దలవంచినాఁడ నిపుడె
యెత్తితిననఁ జూడు మింతచేసితి దొంగవేలెముగిన్నెకు వెండిపూఁత
మనకును మన కరమరికలే దాఁడువారలవెట్టిఁ దీర్పఁ దరంబుగాదు
మీపురోహితునకు మేమిచ్చితిమి మాడ, దానిరెట్టి మీరు తప్పకుండ
మాపురోహితునకు మఱవకయిండు నా, కబలినిష్ఠురంబు గాదటన్న. ౨౦౦

ఇది ద్వితీయశతకము.

తృతీయశతకము.

సీ. ఇన్నూటయొక్కటి యెసఁగును వెట్టి మంచిపనిఁ జేసితి విప్డు చెల్లలేఁను
కట్నంబు లనుమాటఁ గట్టిపెట్టితివి కాలముగాదు బంధుజాలంబురాదు
చేత లేదని యిది శ్రేష్ఠమైనదియు నిర్బాధకమైనది ప్రస్తవనన్న
మిడితివి హాయిగా నేగెద రంద ఱంచనఁ గొన్నికట్నము లంగునంచు
రావలయు నింక నాయింట రాదుకార్య, మెట్లువచ్చును బ్రాఁతవారియవచ్చుఁ
గాదె రాత్రిరి నేఁ గష్టకాలమందు, వానలోఁ బోయి చదివించివచ్చితి నన. ౨౦౧

గీ. ఇన్నూటరెండుగాఁ జను, నెన్నందగువెట్టి కోడ లింటికిరాఁ గాఁ
జన్నవినోదము లెల్లను, సన్నుతగుణ లత్తలందు సాజములగుటన్. ౨౦౨

క. ఇన్నాటమూఁడుగాఁపగుఁ, గన్నియఁ గోడుకునకుఁ దెచ్చి కోమునఁ దైతాఁ
గొన్నటులు మామనాఁడుట, యెన్నఁడో చెప్పఁదగుమాట యిపుడనుచుంటిన్.

క. ఇన్నాటనాలుగవ వె, ట్టిన్నమ్మఁగవచ్చుఁ గొందఱికి ననుభవమం
దున్నకతంబునఁ జూపిన, కన్నియ మఱపించి యొండుకన్నియ నిడుటన్. ౨౦౪

క. ఇన్నాటైదవవెట్టి చ, నున్నాతనవధువు కొత్తనుతియించుట యుం
గొన్నాళ్లుచనిన మిషలం, బన్నుచు నిందించుటయును బ్రకటంబగుచున్. ౨౦౫

క. ఇన్నాటాఱవవెట్టియు, సన్నుతమగుఁ గోడలు తొలిసారెను దేఁజూ
డన్నెలవుకొనినసంతస, మెన్నుచు నింటింటికత్త యేగి వచింపన్. ౨౦౬

క. ఇన్నాటేడవవెట్టి యా, నన్నెగడును సారెలోఁ దనకు మొల్లముగా
సన్ననిచీరలు నగ లుం, న్న న్నవ్వుచు నత్తవధువునకుఁ జూపుటయున్. ౨౦౭

క. ఇన్నాటెనిమిదియవ వె, ట్టిన్నెలకొనియుండు స్నుషగుఱిచి నలువురతో
డన్నుడువు నత్తమాటల, సున్నగుణాగుణవిచార మూహింపంగన్. ౨౦౮

క. ఇన్నాటతొమ్మిదై తగుఁ, గన్నియ తనయాత్మజకు నగల్నాకొంబుల్
మిన్నగఁ దెచ్చినఁ బొగడుట, నున్నాన్యనతఁ దెగడుటను గనుం డత్తకృతిన్. ౨౦౯

క. ఇన్నాటపదవవెట్టిని, జిన్నది గొనివచ్చినట్టి చిల్లరసరకుల్
చిన్నవని చిల్లివని తన, కన్నెఱ చూపించు నత్తఁగనుఁగొనుఁ డార్యుల్. ౨౧౦

క. ఇన్నాటపదునొకండుగ, నెన్నందగువెట్టి కోడ లేమియుఁ బనిచే
యన్నేర దెట్లుపెంచెనొ, కన్నమ్మ యిదొక్కముద్దుగా యనునత్తన్. ౨౧౧

క. ఇన్నాటపదియు రెండగుఁ, జిన్నతనంబునను బనులుచెప్పక పనుపం
గన్నెకు నేర్పఁగ బడి నా, కున్నదొ యనునత్తగారి హుంకారములన్. ౨౧౨

క. ఇన్నాటపదునమూఁడగు, చున్నెఱయును వెట్టి తల్లి చూలాలైయుం
న్న న్నేను బెండ్లికానపు, డన్నియుఁ జేసితి నటనుచు నత్తపలికినన్. ౨౧౩

క. ఇన్నాటపదియునాలుఁగ, నన్నెగడును వెట్టి నాల్గునాళ్లకుఁ గొఱవ
మ్మైనాకోడలు దెచ్చిన, సన్ననిచీర యని యత్త సణుగుట యిలలోన్. ౨౧౪

క. ఇన్నాఱుం బదియేనగు, మొన్నఁటినాబిడ్డ సర్వము న్నేర్చును నే
నెన్నఁడు నేర్పను పనిపైఁ, గన్నంప దటంచు స్నుషను గసరెడు చోటన్. ౨౧౫

క. ఇన్నాటపదాఱగు నిది, యెన్నఁడు గదిలోననుండు నెన్నిపిలిచిన
న్విన్నట్టు లుండ దేమని, నన్నాసోరె యని యత్త నసుకుసరయేనిన్. ౨౧౬

క. ఇన్నాటపదే డగు వె, ట్టి న్నేర్పరు లెప్పుడే నెఱిఁగికొందుర దాఁ
గన్నకొడుకుఁ గోడలు చెఱి, చెన్నామాట వినఁ డని వచించెడువోటన్. ౨౧౭

క. ఇన్నూఱుం బదియు నెన్మిది, యన్నది తగ వెత్తి కోడలన్నను సుక్కుం
గన్నుఁగ్ల నీరసంబుగఁ, గొన్నను దనకూఁతునకును గూర్చునయేనిన్. ౨౧౮

క. ఇన్నూఱుం బందొమ్మిది, మన్ననకగు వెత్తి కొడుకు మాటాడఁగనీ
కన్నముపెట్టక కోడలి, బన్నములకు నత్త పాలుపఱిచిన యేనిన్. ౨౧౯

క. ఇన్నూట యిరువదగు నొక, తిన్ననిపనికైనఁ దప్పుదిద్దుచు నేవో
కొన్నిట లోపము లెంచుచుఁ, గన్నెపయిం జూపు నత్తగర్వంబెల్లన్ ౨౨౦

క. ఇన్నూటిరువదియొకటగు, నన్నము దినవేల నీకు నైవండితి నే
నిన్నటిరాత్రి యని చలి, దిన్నిత్యముఁ గోడలికిని దిన నత్తయిడన్. ౨౨౧

క. ఇన్నూటిరువది రెండగు, నిన్నటి నీకంచ మోడు నేఁదొలిసారెం
గొన్నది చూడవె యిది నా, గిన్నెయనుచు నత్త కన్నె గేలియొనర్పన్. ౨౨౨

క. ఇన్నూటిరువదిమూఁడగు, నిన్నను గొన్నట్టిపండ నేఁడవిసెను నీ
కెన్న సరివనిత గలదే, యెన్నఁడుఁ గనమనెను నత్త హేళన మవనిన్. ౨౨౩

క. ఇన్నూటిరువదినాలుఁగ, గు న్నందనుతోడ నేర కూరను గారం
బున్నదె తప్పెన్నవు నే, నన్నను నల్లేలుబండి వను నత్త యెడన్. ౨౨౪

క. ఇన్నూటిరువదియైదగుఁ, జిన్నప్పుడు చూడ రామచిలుక ట్లుండెం
గన్నమ్మ సారమో నా, కన్నులసార మ్మొ స్నుషవికారము లనినన్. ౨౨౫

క. ఇన్నూటిరువదియాఱగుఁ, దిన్నది యేమగునో యెప్పుడేరదు పనులె
ల్లన్నెనె చేసికొందును, సన్నగిలుం గోడలని దిసంతులుగొట్టన్. ౨౨౬

క. ఇన్నూటిరువదియేడగు, మొన్నటియిరతగింటిసీతి ముప్పిరికడ్డీ
యన్నిపను ల్తాఁజేయుం, జిన్నది తనయత్తయంటచెయి గడుగుననన్. ౨౨౭

క. ఇన్నూటిరువదియెనిమిది, కన్నదరెవునంతమోలిఁగైకొని యరిపే
దన్నిట్ట్రత్రాసం నంపిరి, తన్నులగోడ్డెస్యు సనియు దైవను యనినన్. ౨౨౮

క. ఇన్నూటిరువదితొమ్మిది, కన్నను మది దనియుకున్న కన్నియఁ గొడుకే
మన్ననఁ జూచునొ లోకపల, కున్నొగులుటగాక యనుచు గోడొనరింపన్. ౨౨౯

క. ఇన్నూటముప్పదగు నిది, చిన్నద చిటుకద యెవేళఁ జెఱుతిండికినూ
నెన్నేతిఁ బాడుచేయును, దిన్నను రపట యని యత్త తిట్టునయేనిన్. ౨౩౦

క. ఇన్నూటముప్పదియు నొక, టన్నది దినదినము దాసి నంగడికనుచుం
దిన్నదిచాలక యని పెరి, మెన్నరు లెల్లవిన నత్త మిడికిన చోటన్. ౨౩౧

క. ఇన్నూటముప్పదియు రెం, డున్నయవిదులెఱుఁగుదురు గడుం డిండికి వాఁ
చున్నది తిననీ పిసర్రె, నన్నాథున కిడదు నంగనాచి యటన్నన్. ౨౩౨

క. ఇన్నూటముప్పదియుమూఁ, డు న్నేర్వఁగవచ్చు నెఱుఁగఁడు సహాయం జెం
తున్నదొ యెంతైనదొ దీ, నిన్నమ్మును దెల్పు కొట్లని విచారింపన్. ౨౩౩
క. ఇన్నూటముప్పదియుమీఁ, దన్నాలుగుగాదె వెఱ్ఱి తమ్మునిబిడ్డం
గొన్నను గోడలుశబ్దము, విన్నవు డత్తలకుఁ బుట్టు విక్రుతిం దెలియన్. ౨౩౪
క. ఇన్నూటముప్పదేనగు, చన్నెగడును బుత్త్రుఁ డింటఁ జూచుచునుండన్
పొన్నమ్మ తినవె యన్నము, తిన్నంత నొకింత సేదదేఱు మటన్నన్. ౨౩౫
క. ఇన్నూటముప్పదాఱగుఁ, బున్నమనాఁ డింటనున్న పుత్త్రునితో నా
పిన్నది పలుకఁగ నొల్లక, మ న్నని పేఁడ యని చెప్పి మఱపించినచోన్. ౨౩౬
క. ఇన్నూటముప్పదేడగు, నెన్నివిధంబులను నత్త యిడుబాధలకో
ర్వన్నేరక కోడలు మగ, నిన్నాళ్ళాల్పినను దల్లి నేరముతెన్నన్. ౨౩౭
క. ఇన్నూటముప్పదెనిమిద, గున్నొగిలినకతన మాటకును మాట యన
న్నన్నగడుచేయఁ గోడలు, మన్నన లేదనుచు నత్త మఱిఁగిననేనిన్. ౨౩౮
క. ఇన్నూటముప్పదియు మీఁ, దన్నవసంఖ్యయొకవెఱ్ఱి తల్లిని గొడుకే
మన్నను బెండ్లమువశమై, నన్నవమానించు గొడుకనా వహించున్. ౨౩౯
క. ఇన్నూటనలువదయ్యెడు, నన్నమునకుఁ బిలువఁ గోడ లాఁకలిలేదనం
చు న్నందనుపడుకింటఁ బ, రున్నదురుద్దేశ మత్తయుడు కెఱుఁగంగన్. ౨౪౦
క. ఇన్నూటనలువదొక్కటి, విన్నువగుఁ దొల్లితాను వివిధవిధములన్
బన్నము లత్తవలనఁబడి, యున్నది యిట మఱపువచ్చు టూహింపంగన్. ౨౪౧
క. ఇన్నూటనలువదియురెం, డన్నది నీరాటరేవులం దత్తలపైఁ
గన్నెలు చెప్పుకొనినకత, లన్నియుఁ దమ రత్తలైనయప్పుడు మఱవన్. ౨౪౨
క. ఇన్నూటనలువదియు మూఁ, డన్నడిఁ వెఱ్ఱియగుఁ గోడలన్నను గోపం
బున్నను బియ్యము చేటను, చున్నను బుట్టింటి కేగ నొప్పనినుతికిన్. ౨౪౩
క. ఇన్నూటనలువదియునా, ల్గున్నతియించెదరు వెఱ్ఱిఁ గోడలుపగయుం
జిన్నిమనుమఁడు ప్రియుఁడై, పన్నగ మరి పడగ యాత్మబంధువు నైనన్. ౨౪౪
క. ఇన్నూటనలువదేనగు, మన్ననచెడుఁ దల్లి నెట్టిమాటన్నను నే
మన్నను భార్యకుఁ గోపం, బన్నితిని మతిని బాధ నలసెడునరులోన్. ౨౪౫
క. ఇన్నూటనలువదాఱగు, న న్నింటికిఁ బంపు మొండె నాచెప్పినరీ
తిన్నివు మెలఁగుమొండె య, నన్నడఁకుచు నాలిమాట నడచినయేనిన్. ౨౪౬
క. ఇన్నూటనలువదేడగుఁ, గన్నెవినోదముగ నోమగఁడ దాఁచితి నే
ఱున్నది లెస్సన ధనమును, నెన్నిక వేర్వడ్డ నరునియేమఱుపాటున్. ౨౪౭

క. ఇన్నూటనలువదెనిమిది, కన్నియలం దత్తలిపుడు కనఁబతిచెడుసా
చిన్నెలు తమ్మత్తలుమును, ఫిన్నివిధంబులను బఱపు లేకరువిడులే. ౨౪౮

క. ఇన్నూటనలువదియుమిాఁ, దన్నవసంఖ్యఁ జనువెత్తి తనయునితో నీ
చిన్నదిచెడ్డది విడువుము, ప్రన్ననివేఱొకతెఁ గొనుమురా యనుసేనిన్. ౨౪౯

క. ఇన్నూటేఁబది యగు నీ, వెన్నఁడు నొకదెబ్బవేయ విదిపోతువురా
నన్నెదిరించును గోడల, టన్నను దలిమాట గొడుకు లౌనసహిష్ణున్. ౨౫౦

క. ఇన్నూటేఁబదియొక్కటి, కన్నెలుచదువుటను వచ్చుకష్టం బిది యే
వెన్నఁడు నాకోడంట్రము, కన్నమ్మకు వ్రాయఁజాండు కమ్మల ననిసన్. ౨౫౧

క. ఇన్నూటేఁబదిరెండగు, నెన్నఁడు మే మత్తమాట కెదురాడము మే
మెన్నియకార్యము లొనరిచి, నన్నోనాడ రని వృద్ధనారులు పలుకన్. ౨౫౨

క. ఇన్నూటేఁబదిమూఁడగు, నన్నము వెట్టునపు డంతె యవ్వల దినముం
దెన్నాఁడు మగలయెదుటం, దిన్నగ నిలువ మని యత్త దీర్ఘము దీయన్. ౨౫౩

క. ఇన్నూటేఁబదినాల్గగుఁ, బున్నెమొ పురుషార్థమో యెప్పుడు నాటకముల్
వన్నెలపాటలపొత్తము, లున్నారుల కనుచు నత్తలు సుపులుచోటన్. ౨౫౪

క. ఇన్నూటేఁబదియైదగుఁ, గన్నకొమారితెలు చదువఁగాఁ బొగడుచు దా
నిన్నెమ్మి స్నపపఠించినఁ, గిన్నరకంఠమని యత్త గేలి యొనర్పన్. ౨౫౫

క. ఇన్నూటేఁబదియాఱగుఁ, జిన్నప్పుడు నాకుఁ దల్లి చిలుకసమర్తన్
మున్నాలు చెప్పెఁ బుస్తక, మెన్నఁడు ముట్టనని యత్త యెచ్చిలియార్వన్. ౨౫౬

క. ఇన్నూటేఁబదియేడగు, చున్నది యొకవెత్తి సుతకు నూరకపాటల్
మిన్నగఁజెప్పుచుఁ గోడలి, కిన్నేర్పక పనులుచెప్పి కెడపినయేనిన్. ౨౫౭

శా. ఇన్నూటేఁబదియెన్మి దింట సుత నేకృత్యంబునం బిల్వ కిం
కెన్నాళ్లుందువె నేఁడో ఱేపొ కొనిపోఁడే యింటేఁడు న్నీతల
న్నన్నెపడ్డది యత్తచచ్చె నను నీమోదంబు లేదమ్మ యీ
రెన్నాళ్లూరక యుండవే యనెడు మాతృప్రేమ వాటిల్లెడున్. ౨౫౮

శా. ఇన్నూటేఁబదితొమ్మిదై నెగడు వెత్తేయన్న నోయంచు ముం
తన్నిండారఁగ నిప్పులు న్నిరెపగుండం బోసి తాను న్నుతుం
డున్నిర్బంధము చేసి కోడలికిఁ గట్టు న్మూతిఁ గోడంట్ర మీ
తెన్నన్ లోకమునందు ధాత విధియింతే జాలిలేకుండఁగన్. ౨౫౯

శా. ఇన్నూటర్వదియైనవెత్తి విషలిప్తేష్టాన్నముం బెట్టి చ
చ్చె న్నిన్నెన్నెల్లను శూలనొప్పి కనిపించె న్నిత్యముం గుట్లబొం

తిన్నాళ్లుండుట గొప్ప కోడలని యాదృత్యున్నతింబోలె నూ
ర్చు న్నాపుత్రినిఁ బోలెఁ బెంచితి దరిద్రుం డాత్మజుం డం చనుక్. ౨౬౦

మ. ఇన్నాటర్వదియొక్కటైవఱలు పేయింటం బగావెఱ్ఱి మే
మన్నాఁ డక్కఱకై కుమారి మెడలో హారంబు నీకిచ్చినం
గొన్నాఁ డబ్బ మరల్పఁ డెప్పటికి వాయిదం దెచ్చి యీకున్న నీ
కన్నం బిక్కడ సున్న పొమ్మనుచు నిత్యం బత్త వేధించినన్. ౨౬౧

మ. ఇన్నాటర్వదిరెం డగుం గఱవుచే నిల్లెల్ల గుల్లయ్యె నీ
కు న్నీనాథునకున్ సరాసరిగ నాకుల్పోఁకలే నంపరే
యిన్నాళ్లిట్టులుగాదు నీకుఁ బడి హెచ్చై నెంచుఁ డెత్తు న్నరే
యన్నం బిందువు లేదటంచు స్నుషఁబస్తుంపించు నాయత్తచేన్. ౨౬౨

మ. ఇన్నాటర్వదిమూఁడగుం జడియ కేదీ యింట లేనప్డు మా
య న్నేమైనను బంపునట్లు గలదా యాధారమా వ్రాఁతయుం
చన్న స్మాటకు మాట యోపలుక నీ కట్లున్నదా చూడుమం
చు న్నాసాగతిఁ దిట్టు నత్త మగువన్ సోల్లుంఠవాక్యంబులన్. ౨౬౩

మ. ఇన్నాటర్వదినాలుగుం దరుణమందేమానితిం; దల్లికిం
గన్నందే మన సయ్యుకుం బడుచుపైఁగ న్నిట్టు లాయిద్ధఱుం
గన్నన్ గౌరిని బెండ్లిచేసి సుతు నిక్కట్లంబడం ద్రోసి రిం
కెన్నో భేదము లాలకింపుఁ డొగి నేనిం దెల్ల వాక్రుచ్చెదన్. ౨౬౪

మ. ఇన్నాటర్వదియేనగు న్సుతకు మాతృప్రేరణం జన్న పెం
డ్లిన్నే నొల్లనటంచుఁ బుస్తెలను బల్మిం ద్రెంపి వేఱొక్కచో
సన్నాహంబునఁ బెండ్లి సేయు జనకు న్శంసింతురో యజ్ఞులై
కన్నం గైకొనువారి మెచ్చెదరొ యుక్తం బెట్లొ యోజింపుఁడా. ౨౬౫

మ. ఇన్నాటర్వదియారులో జనకుచే నేర్పడ్డయల్లుండు దాఁ
జన్నం దైవవశంబు కన్య యిదియే శాస్త్రీయమా పెండ్లి నా
కున్నీవే పతి వంచుఁ ద్రొక్కటివిభుం గోరన్ ద్వితీయంబు స్త్రీ
కున్నే యీకలిలో వివాహ మనుచున్ యుక్తు ల్వాదం బింపఁగన్. ౨౬౬

మ. ఇన్నాటర్వదియేడగు న్సతిని దా నిష్టంబుతో కేలఁదే
ని న్నాబిడ్డని కాంత, సంతుఁగొనిపో నేనీయ నీబిడ్డనం
చున్నాథుం డెదురాడి చేకొనును విజ్ఞుల్ తీర్పరు, ల్దీన ని
ట్లున్న న్వీరిటు రచ్చకెక్కుదురె మీ రూహించి నిందింపరే. ౨౬౭

శా. ఇన్నూటర్వదియొన్మిదౌ నిటులు వా రీసంబుఁ బోనంచు నె
న్నెన్నో వాదములాడ రచ్చలను జేయిం త్రంగ నా యుత్త మా
